VISALAANDHRA, VIJAYAWADA, Phone 376

* * * Regd No. H. 203

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2 65	2 90

విశాలాంధ్ర

702067

సంపుటి 15 సంచిక 180] విజయవాడ • 11-8-1965 బుధవారం [4 పేజీలు 8 పై.

గుణము లక్షలాదులు నుపయోగించు పొదుపు
సాధారణము పాకెట్టు కొద్ది ఉమ్మ
సంజీవ గుడు పండ్లపొడి
10 ఆరోగ్యదయుక్తమైనది పండ్లసంకటములను అణచును
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
ఆత్మమంత్ర — నరముల బలవృద్ధి టానిక్
ఉజాలా — ఆరోగ్యమును వృద్ధిపరచును
బృంగామలక తైలము
సోల్ ఏజంట్లు: యునైటెడ్ కెమికల్ వర్క్సు, హైదరాబాదు, విజయవాడ, బొంబాయి.19

మా స్టాకిస్టులుగా వుండుటకు మీ కిష్టమేనా?

ప్లాన్ ప్రకారం కాశ్మీర్‌పై పాకిస్తాన్ దాడులు

భారత సైన్యాలు దాడిమూకలను పట్టి బంధిస్తున్నాయని కాశ్మీర్ ముఖ్యమంత్రి వెల్లడి

పరిస్థితి ఆందోళనకరం కాకపోయినా, ప్రజలు దృఢదీక్షను ప్రదర్శించాలని హెచ్చరిక

శ్రీనగర్ ఆగస్టు 9

గత కొద్ది రోజులుగా పాకిస్తాన్ దాడి మూకలు కాశ్మీర్‌పై ఒక పథకం ప్రకారం పెద్ద ఎత్తున దాడి సాగిస్తున్నాయని భారత సైనిక బలగాలు రంగంలోకి దిగి దుండగుల దాడులను త్రిప్పికొడుతున్నాయనీ, కాశ్మీర్ ముఖ్యమంత్రి సాదిక్ నేడు కాశ్మీర్ రేడియోలో ప్రసంగిస్తూ ప్రజలకు తెలియజేశారు. ఆందోళన పడవలసిన అవసరం లేకపోయినా పాకిస్తాన్‌కు గట్టి గుణపాఠం నేర్పేందుకై ప్రజలు దృఢసంకల్పులై ఉండాలని శ్రీ సాదిక్ హెచ్చరించారు.

ఈవేళ సాయంత్రం కాశ్మీర్ రేడియోలో ప్రసంగిస్తూ శ్రీ సాదిక్ ముజాహార్స్ (ముస్లిం స్వచ్ఛంద సేవకులు) వామదారులైన పాక్ సాయుధ మూక అత్యంత ఆధునికమైన ఆయుధాలతో కాశ్మీర్ భూభాగంలోకి చొరబడి ప్రజలను కాల్చి చంపుతున్నారని, భీభత్సాన్ని వ్యాపింపచేస్తున్నారని వెల్లడించారు.

భారత సైనిక బలాలు రంగంలోకి దిగి దాడి చేస్తున్న దుండగులను త్రిప్పి కొడుతూ ప్రజల ప్రాణాలను, ఆస్తిపాస్తులను కాపాడుతున్నాయని ఆయన వివరించారు.

ఈ క్లిష్ట సమయంలో, కాశ్మీర ప్రజానీకం యావత్తు సమాయత్తమై, పాకిస్తాన్‌కు తిరుగులేని, తగిన గుణపాఠాన్ని నేర్పాలని ఆయన ఉద్బోధించారు. ప్రజలు ఆందోళన పడవలసిన పని లేదని ఆయన అన్నారు.

కాశ్మీరు యువకుల దీక్ష

పాక్ దురాక్రమణవాదులను కాశ్మీర యువకులు సర్వస్వం ఒడ్డి ప్రతిఘటించగలరని ఉద్ఘాటిస్తూ నేడిక్కడ జరిగిన యువకుల సభలో తీర్మానించారు.

కాశ్మీరు ప్రదేశ్ కాంగ్రెసు తరఫున ఏర్పాటు చేయబడిన ఈ సభలో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సయ్యద్ మీర్ ఖాసిం ప్రసంగిస్తూ, పాకిస్తాన్ సృష్టించిన ఈ క్లిష్టపరిస్థితిలో యువకులు ఎలాంటి త్యాగాలు చేయడానికైనా సంకల్పసిద్ధులు కావాలని ఉద్బోధించారు.

చాలా దూరం చొచ్చుకు వచ్చిన దుండగులు

పాక్ సాయుధ మూక గణనీయమైన సంఖ్యలో కాశ్మీర్ భూభాగంలోకి చాలాదూరం చొచ్చుకు వచ్చినట్లు తెలుస్తున్నది.

శ్రీనగర్‌కు కొద్ది మైళ్ళ దూరంలోగల ఒక గ్రామం సమీపంలో పాక్ సాయుధమూకకు భారత సైనికులకు మధ్య మూడు సంఘర్షణలు జరిగాయి. నేటి రాత్రి 8 గంటలవరకు అక్కడ పోరాటం సాగుతూనే వున్నది.

ఈవేళ రోజంతా కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ హోమ్ మంత్రి శ్రీ డి. పి. ధార్ ఢిల్లీలో ప్రధాన మంత్రి శాస్త్రితోను కేంద్ర హోం రక్షణ మంత్రులతోను టెలిఫోనులో సంప్రదిస్తూనే వున్నారు.

ఇంతవరకు పాకిస్తాన్ సాయుధమూకలోని ఇద్దరు అధికారులు సహా నలుగురు సైనికులు మరొక ఇద్దరు పాక్ పౌరులు భారత సైనికులకు సజీవంగా చిక్కారు. పెద్ద తుపాకులను, రైఫిళ్ళను, మైనాస్త్రాలను, ప్రేలుడు పదార్థాలను, ఒక 80 మిలీమీటర్ రాకెట్‌ను మందుగుండును భారత సైనికులు వశపరచుకొన్నారు.

ఎక్కడికక్కడ పాక్ దురాక్రమణదారులను బంధిస్తున్నట్లుగా కూడా వార్తలు అందుతున్నాయి.

పాక్ సాయుధ మూక దండయాత్రను బహుముఖంగా ప్రారంభించినది. పాక్ సైనికులే ఈ వేషంలో ఈ దురాక్రమణ జరుపుతున్నారని తెలుస్తున్నది.

యూథాంట్ ఆందోళన

ఐరాస ఆగస్టు 10

కాశ్మీరులో సంఘర్షణలు తిరిగి పెద్ద ఎత్తున ప్రారంభమైనందుకు ఐరాస కార్యదర్శి యూథాంట్ నేడు ఆందోళనను వ్యక్తం చేశారు.

ఆయన పాకిస్తాన్ భారత ప్రతినిధులను వేర్వేరుగా కలుసుకొని కాశ్మీర్ పరిస్థితిపై చర్చించారు. యూథాంట్ తన తీవ్రాందోళనను వారిద్దరికి తెలిపారట.

భారతదేశం నిగ్రహం చూపాలని ఆయన భారత ప్రతినిధికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తున్నది.

తీర రక్షణకు సోవియట్ సాయం

మాస్కో, ఆగస్టు 9

భారత దేశం సుదీర్ఘమయిన తన కోస్తా తీర రక్షణను బలపరచుకునేందుకు కావలసిన నౌకా పరికరాలను ఇవ్వడానికి సోవియటు యూనియను అంగీకరిస్తోంది.

భూమిమీది సరిహద్దుల రక్షణనేగాక, కోస్తా రక్షణలను కూడా బలపరచుకోవలసి వున్నదని సోవియటు యూనియను చాలకాలం క్రితమే భారతదేశానికి చెప్పింది. భారతదేశం నౌకా, విమాన బలాలను ఆధునికం చేసుకోవాలిసుంది.

గత సంవత్సరం భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ సోవియటు వెళ్ళి నప్పుడు సోవియటు రక్షణమంత్రి మాలినోవస్కీ భారత రక్షణలను దృఢపరచుకొనేటందుకు సోవియటు ఇవ్వగల సహాయాన్ని ఒక్క మాటలో చెప్పారు.

నౌకా పరికరాలతో సహా మీకు రక్షణకు కావలసినవన్నీ ఇస్తాము. ఏం తీసుకోవడమో నిర్ణయించుకోవలసింది మీరు అన్నారు.

నేటికి భారత దేశంయెడ సోవియటు అదే దృక్పథం కలిగి వున్నదని చెప్పబడుతుంది.

కాశ్మీర్ లోయ పరిస్థితి పూర్తిగా అదుపులో వున్నది

ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

శ్రీనగర్ ఆగస్టు 10

కాశ్మీర్ లోయలో పరిస్థితి పూర్తిగా అదుపులోవున్నదని జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వ ప్రతినిధి నేటి ఉదయం చెప్పారు.

అక్రమంగా భారత భూభాగంలోకి చొచ్చుకొనివచ్చిన పాక్ దుండగులతో పోరాడుతున్న భారత సైనికులకూ భారత పోలీసులకు సంఘర్షణ గత రాత్రి నుండి వార్త సంబంధాలు లేవని ఆయన అన్నారు.

నిన్న జరిగిన ఈ పోరాటంలో అనేక మంది సాయుధ పాక్ దుండగులు మరణించారు. మిగిలినవారు పారిపోయారని చెప్పారు.

శ్రీనగర్‌లోనూ కాశ్మీర్ లోయలోని ఇతరప్రాంతాలలోనూ ప్రజాజీవితం మామూలుగానే వున్నదని అన్నారు.

కాశ్మీర్ పరిస్థితిని గురించి నేటి ఉదయం పాకిస్తాన్ రేడియో చేసిన ప్రచారం పూర్తిగా తప్పనీ, అబద్దాల పుట్టలనీ ఆయన చెప్పారు.

లతితిల్లా-దుంబారి ప్రాంతంలో పాక్ కాల్పులు

షిల్లాంగ్, ఆగస్టు 9

అస్సాం తూర్పుపాకిస్తాన్ సరిహద్దులోని లతితిల్లా - దుంబారి ప్రాంతంపై తూర్పు పాకిస్తాన్ రైఫిల్‌దళాలు నిన్న తిరిగి కాల్పులు ప్రారంభించాయి. గత 8 రోజులుగా ఈ ప్రాంతంలో కాల్పులు జరగలేదు.

నిన్న సాయంత్రం తూర్పుపాకిస్తాన్ దళాలు సరిహద్దుల్లోని పంట పొలాల్లో పనిచేస్తున్న వారిపై కాల్పులు ప్రారంభించాయి. నేటి ఉదయంకూడా కాల్పులు కొనసాగుతూ వున్నాయని భారత గస్తీపోలీసులు ఆత్మరక్షణకై ఎదురుకాల్పులు జరిపారని ప్రభుత్వాధికారి తెల్పారు.

అయితే ఇరుపక్షాలలో ప్రాణనష్టం వాటిల్ల లేదని ఆయన చెప్పారు.

హోచిమిన్‌తో ఆఫ్రేషియా పాత్రికేయుల సమావేశం

హనాయ్, ఆగస్టు 9

ఉత్తర వియత్నాంలో ప్రస్తుతం పర్యటిస్తున్న ఆఫ్రికా-ఆసియా దేశాల పాత్రికేయుల బృందం నేడు ఉత్తర వియత్నాం అధ్యక్షులు హోచిమిన్‌ను సందర్శించి "మైత్రీ సంభాషణ" జరిపారు.

ఈ విషయాన్ని ఉత్తర వియత్నాం వార్తా సంస్థ నేడిక్కడ ప్రకటించింది.

జాతీయ సంగ్రామ సమితి సమావేశం

ఆగస్టు 24, 25 తేదీల్లో

న్యూఢిల్లీ ఆగస్టు 9

జాతీయ సంగ్రామ సమితి సమావేశం ఆగస్టు 24 25 తేదీలలో ఢిల్లీలో జరుగుతుంది.

అధిక ధరలకు ఆహార కొరతకు బోనస్ ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా ఆందోళనా కార్యక్రమాన్ని ప్రారంభించటాన్ని గురించి ఈ సమావేశం చర్చిస్తుంది.

ఆగస్టు 16 17 తేదీల్లో జరుగవలసి వున్న ఈ సమావేశం కొన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా పడింది.

సంగ్రామ సమితి ఆందోళనా కార్యక్రమం

శ్రీ యాగ్నిక్ వివరణ

అహమ్మదాబాద్ ఆగస్టు 9

రాష్ట్రీయ సంగ్రామ సమితి అధ్యక్షులు శ్రీ ఇందులాల్ యాగ్నిక్ నిన్న ఇక్కడ అమృత వీరుల స్మారకోత్సవ సందర్భంగా ఏర్పాటు చేయబడిన బహిరంగ సభలో మాట్లాడుతూ సంగ్రామ సమితి ఢిల్లీలో సమావేశమై ప్రదర్శనలు, బహిరంగ సభలు నిరాహార దీక్షలు అరెస్టులకు సిద్ధపడటం, 'భారత బంద్' తో సహా నానా రకాల శాంతియుత ఆందోళన కార్యక్రమాన్ని రూపొందిస్తున్నదని చెప్పారు.

బోనస్ అధిక ధరలకు సంబంధించిన సమస్యలను ఆరు మాసాలలోపు పరిష్కరించటమా లేక సంగ్రామ సమితి ఆధ్వర్యాన జరిగే 'భారత్ బంద్' ను ఎదుర్కొంటమా తేల్చుకోమని కేంద్ర ప్రభుత్వానికి ఢిల్లీలో జరిగే సంగ్రామ సమితి సమావేశం నోటీసు ఇవ్వగలదని అన్నారు.

నర్మదలోయ ప్రాజెక్టు విషయం మీద, నగర్ హవేలీని గుజరాత్‌లో విలీనంచేసే సమస్యపైన గుజరాత్ ప్రభుత్వం దృఢమైన నిశ్చితమైన వైఖరిని అవలంబించాలని ఆయన కోరారు.

గుజరాత్ రాష్ట్రంలో నూనెధరలు మిన్ను ముట్టుతున్నందున ఇతర రాష్ట్రాలకు నూనెల ఎగుమతిపై నిషేధాన్ని అమలు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం అనుమతి ఇవ్వక పోతే రాష్ట్ర మంత్రి వర్గం రాజీనామా ఇవ్వాలని శ్రీ యాగ్నిక్ డిమాండ్ చేశారు.

బెంగుళూరులో అమెరికా వ్యతిరేక ప్రదర్శన జరిపిన యువకులలో పదిమందిని పోలీసులు అరెస్టుచేశారు.

ప్రణాళికకు ప్రతీప శక్తుల ప్రతిఘటన

(శ్రీమతి ఇందిరాగాంధీ విమర్శ)

మాస్కో, ఆగస్టు 9

నాలవ పంచవర్ష ప్రణాళిక లక్ష్యాలను తగ్గించడం ఎట్టి పరిస్థితులలోను తగదని కేంద్ర సమాచార ప్రసారశాఖమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 'న్యూటైమ్స్' పత్రిక విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉద్ఘాటించారు.

దేశంలో పబ్లిక్‌రంగ విస్తరణను అరికట్టాలని కొన్ని ప్రతీపశక్తులతోసహా కాంగ్రెసులో ప్లానింగ్‌పట్ల విశ్వాసం లేని కొందరు వ్యక్తులుకూడా విశ్వప్రయత్నం చేస్తున్నట్లు ఆమె వివరించారు.

"భారతదేశ అభివృద్ధికి భావనశీలురైన పాత దురభిప్రాయాలు కొన్ని ఆటంకాలు అవుతున్నాయి. నాతండ్రి వాటిని నాశనంచేయ లేదు. అయితే ఆయన వాటిలో కొంత గండి మాత్రం కొట్టగలిగారు" అనిఆమెపేర్కొన్నారు.

న్యాయం ప్రాతిపదికపై సోషలిస్టు తరహా సమాజాన్ని నిర్మించాలని నా తండ్రి దేశానికి ఒక మార్గాన్ని నిర్దేశించి పోయారు. అయితే దురదృష్టవశాత్తు మేము తగినంత వేగంగా ఆ మార్గంలో ముందుకు పోలేకపోతున్నాము. కొన్ని రాజకీయ ఆర్థిక ముఠాలు తమ స్వార్థప్రయోజనాలకు భంగం కలుగుతున్నదన్న దృష్టితో, ఈ పురోగమనాన్ని అడుగడుగునా అటంకపరుస్తున్నారు అని ఆమె వివరించారు.

మూసీ కాలువ గండి

నల్లగొండ ఆగస్టు 9

వారం రోజుల క్రితం గోప సముద్రం చెరువువద్ద మూసీ ఎడమ కాలువ గట్టుకు 2 వందల అడుగుల మేర గండి పడి దిగువన వందల ఎకరాలకు నీరు అందని పరిస్థితి యేర్పడింది.

సూర్యాపేట తాలూకా రైతాంగం చాల ఆందోళన చెందుతున్నారు. కాలువ గండికి వెంటనే మరమ్మత్తు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

చెరువుకట్టలోనే యేదోలోపం వుండటంవల్ల యీ ప్రమాదం జరిగినట్లు చెప్పబడుతూవుంది. ఏది యేమైనా యీ విషయంపై సమగ్రమైన దర్యాప్తు జరిపించటం అవసరమని ప్రజలు భావిస్తున్నారు.

నెల్లూరు బీడీకార్మికుల సమ్మె పోరాటం

యజమానుల మొండివైఖరి పర్యవసానం

నెల్లూరు ఆగస్టు 10

నెల్లూరు పట్టణంలోని 'అపోలో' 'యూనియన్' 'సైట్రాక్' బీడీ ఫ్యాక్టరీలయజమానులు మొన్ననిన్న బీడీ కార్మికులను పనిలోనికి రానివ్వలేదు. యజమానుల వైఖరి చివరకు నిరవధిక సమ్మెకు దారి తీసింది.

వెయ్యి బీడీలు చుట్టడానికి యిప్పుడు యిస్తున్న కూలిరేటు ఒక రూపాయి 88 పైసలనురెండు రూపాయల పావలాకు పెంచాలని బీడీ కార్మికులు కోరుతున్నారు. మద్రాసు రాష్ట్రంలోను ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర పట్టణాలలోను బీడీ కార్మికుల కూలిరేట్లు పెంచబడినప్పటికి నెల్లూరు బీడీ ఫ్యాక్టరీ యజమానులు కూలీ రేటును పెంచడానికిమొండిగా నిరాకరిస్తున్నందున ఈ సమ్మె తప్పనిసరి అయింది.

బీడీ కార్మికులు ఆగస్టు 7 వ తేదీన శ్రీ నరుమూరి రామకోటయ్యగారి అధ్యక్షతన సమావేశమై కూలీ రేటును పెంచాలని బీడీ ఫ్యాక్టరీ యజమానులను కోరుతూ తీర్మానించారు. ఆ తీర్మానం ప్రకారం యజమానులు కొత్త రేటును అంగీకరించేంతవరకు ఫ్యాక్టరీలకూ పనిచేస్తూనే పాతరేటు ప్రకారం కూలీ తీసుకొనడానికి కార్మికులు నిరాకరించాలని నిర్ణయించబడింది.

దానిపై 'అపోలో' ఫ్యాక్టరీ యజమానులు మొదట కార్మికులను పనిలోకి రానివ్వలేదు. తరువాత మిగతా ఫ్యాక్టరీ యజమానులు దానా అదేపని చేశారు.

దీనిఫలితంగా గత మూడు రోజులుగా వందలాది బీడీ కార్మికులు సమ్మె సాగిస్తున్నారు.

నల్లగొండ రిక్షా కార్మికుల సమ్మె

అద్దెల హెచ్చింపుకు ప్రతిఘటన

నల్లగొండ, ఆగస్టు 9

రిక్షా అద్దెను రోజుకు రూపాయినుండి రూపాయిన్నరకు పెంచినందుకు నిరసనగా స్థానిక రిక్షా కార్మికులు 7 వ తేదీనుంచి సమ్మె చేస్తున్నారు.

8 వ తేదీన యూనియన్ అధ్యక్షులు శ్రీ బి. ధర్మభిక్షం కార్యదర్శి శ్రీ మెండు రామచంద్రారెడ్డిగార్ల నాయకత్వాన పెద్ద వూరేగింపు జరిపారు. రిక్షా అద్దెలు తగ్గించాలనీ రూపాయికి రెండుశేర్ల చొప్పున బియ్యం అమ్మించాలనీ కిరోసిన్ కొరత నివారించాలనీ నినాదాలు యిచ్చారు.

మిగతా యజమానులంతా అద్దె యథాపూర్వం ఒక రూపాయికి తగ్గించడానికి సిద్ధంగా వున్నా జాలిమియా అనే ఒక యజమాని మాత్రమే మొండికెత్తి వున్నాడు.

7 వ రాత్రిన యజమానుల కార్మికుల సంయుక్త సమావేశం జరుగుతూ ఉండగా తన గుండాలతో జాలిమియా ఉస్మాన్ అనే డ్రైవరును కొట్టి దాడు జరిగా తమ వారినే కొట్టారంటూ పోలీసులకు రిపోర్టు చేశారు.

సమ్మె ప్రశాంతంగా జరుగుతూ వుంది.

ఆహార సమస్యపై పాట్నా 'బంద్'

వామపక్షాలపిలుపుననుసరించి జయప్రదంగా హర్తాళ్

పోలీసుకాల్పులు, సైనికదళాల చేరవేత, కర్ఫ్యూ

పాట్నా ఆగస్టు 9

ఆహార సమస్యను పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమయినందుకు నిరసనగా కమ్యూనిస్టుపార్టీ సోషలిస్టుపార్టీ యస్ యస్ పి కార్మిక సంఘాలు 'పాట్నా బంద్' కు సంయుక్తంగా ఇచ్చిన పిలుపు ననుసరించి నేడు పాట్నాలో పూర్తి హర్తాళ్ జరిగింది. పోలీసులు పలుచోట్ల లాఠీచార్జీలు రెండుచోట్ల కాల్పులు గూడా జరిపారు.

[ఈ వార్త ఒప్పంగా నిన్ననే ఇవ్వాం — సం]

ఉదయం నుండి దుకాణాలు మూత పడ్డాయి. కారు రిక్షాలు టాంగాలు తిరగాడటం లేదు. వీధులన్నీ నిర్మానుష్యంగా వున్నాయి.

అధికధరలకు నిరసనగా వామపక్ష ప్రతిపక్ష పార్టీలు పాట్నాబంద్‌కు పిలుపిచ్చాయి.

రాష్ట్రశాసనసభ భవనంముందు ప్రదర్శన జరుపుతున్న విద్యార్థులపైన పోలీసులు మధ్యాహ్నం అనంతరం 6 సార్లు లాఠీచార్జి జరిపారు. పదమూడురౌండ్లు బాష్పవాయువును ప్రయోగించారు. పాఠశాలల్లో యిటీవల పెంచిన ట్యూషన్ ఫీజులను రద్దుచేయాలని కూడా విద్యార్థులు నినాదాలు చేశారు.

శాసన సభా భవనాన్నీ, సచివాలయాన్నీ విద్యార్థులు కొద్ది గంటలసేపు యించుమించుగా దిగ్బంధన చేసివేశారు. శాసనసభ వాయిదా పడింది.

కాల్పులు

పోలీసులు పాట్నా రైల్వే స్టేషన్ వద్ద రెండు రౌండ్ల తుపాకులు పేల్చారు. ఈ కాల్పుల్లో ఇద్దరుగురు తీవ్రంగా గాయపడ్డారు.

అంతకుముందు ప్రదర్శకులు రైలు స్టేషన్‌పై దాడిచేసి రైల్వే ఆస్తులకు తీవ్ర నష్టంకలిగించారు. ప్రదర్శకులు ఒక రైలు పెట్టెను దగ్ధం చేశారని పోలీసు అధికారులు అంటున్నారు.

సాయంత్రం 7 గంటలవేళ సచివాలయం సమీపంలో మరోసారి కాల్పులు జరిగాయి.

కర్ఫ్యూ విధింపు

అధికారులు నగరంలోకి సైనికుల్ని రప్పించారు. సాయంత్రం ఏడు గంటల నుండి కర్ఫ్యూ ఉత్తర్వు అమలు జరుపుతున్నారు.

సచివాలయం ఆవరణలో వున్న పెరట్ల పునర్నిర్మాణ సంఘం కార్యాలయానికి ప్రదర్శకులు నిప్పంటించారని అధికారుల కథనం. ప్రభుత్వ గోదాంనుండి బయటు దేరుతున్న మూడు ధాన్యపు లారీలను కూడా

(మిగతా 3 వ పేజీలో)

లోహియా అరెస్టు

పాట్నా, ఆగస్టు 10

నేటి ఉదయం పోలీసు అధికారులు బీహార్ శాసనసభలో కమ్యూనిస్టు పక్షనాయకులు శ్రీ ఇన్‌ద్రదీప్‌సిన్హాని యస్ యస్ పి నాయకులు డా. రామమనోహర లోహియా (యం పి) శ్రీ భోపాల్ ప్రసాద్‌సింగ్ (ఎం. ఎల్ సి) గార్లను దేశ రక్షణ చట్టంక్రింద అరెస్టుచేశారు.

నిన్న వామపక్షాల ఆధ్వర్యాన పాట్నాలో హర్తాళ్ జరిగిన సందర్భంగా ఈ అరెస్టులు జరిగాయి. అరెస్టయినవారి నందరినీ నేటి ఉదయం హజారీబాగ్ సెంట్రల్ జైలుకు తీసుకొనిపోయారు.

డా. లోహియా లోక్‌సభ స్పీకరుకొక టెలిగ్రాము ఇస్తూ ఆగస్టు 16 న కచ్ ఒప్పందంపై జరిగే చర్చలో తాను పాల్గొనే అవకాశాన్ని కలిగించమని అందుకు అవసరమైన చర్యలు తీసుకొనవలసినదని కోరారు.

శ్రీ లోహియా సదానన్దబాబుకొక మరొక టెలిగ్రాము ఇస్తూ తనను దేశరక్షణ చట్టం క్రింద అరెస్టుచేయటంలో అర్థంలేదని, కచ్ ఒప్పందానికి వ్యతిరేకంగా మాట్లాడకుండా చేసేందుకే తనను అరెస్టు చేశారని ఆరోపించారు.

కమ్యూనిస్టు నాయకులు శాసనమండలి సభ్యులు శ్రీ ఇన్‌ద్రదీప్‌సిన్హాను బీహార్ యస్ టి యు సి ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు శ్రీ దేవకీనందన్‌ను నేటి ఉదయం దేశ రక్షణ చట్టం క్రింద పోలీసులు అరెస్టుచేశారు.

కేరళ అంతటా సత్యాగ్రహ సమరం

ఆహార సమస్యపై కమ్యూనిస్టుపార్టీ ఆందోళన కార్యక్రమం

తిరువనంతపురం ఆగస్టు 9

కేరళ రాష్ట్ర కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన 450 మైళ్ళు ఆకలి యాత్ర సల్పిన దళం నేడు రాష్ట్ర రాజధానీ నగరమైన తిరువనంతపురం చేరుకున్న సందర్భంగా, రాష్ట్రవ్యాపితంగా 4230 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు, వలంటీర్లు వివిధ ప్రాంతాలలో పికెటింగు సత్యాగ్రహం చేశారు.

ఆహార సమస్య తీవ్రతను అధికారుల దృష్టికి తీసికొని వచ్చేందుకు జూలై 19 న ఈ ఆకలి యాత్ర ప్రారంభమైంది.

వివిధ కేంద్రాలలో వందలాది ప్రదర్శకులు ఎర్ర జెండాలను ఆహార సమస్య వాకాలను చేతపట్టుకొని ప్రస్తుతం అమలులో వున్న 6 ఔన్సుల రేషన్‌ను 12 ఔన్సులకు పెంచాలని, నాలవ ప్రణాళికలో కేరళకు న్యాయమైనకోటాను కేటాయించాలని జీవితావసరవస్తువుల ధరలను అదుపులో పెట్టాలని రాజకీయ డిటెన్యూలను విడుదల చేయాలని నినాదాలిస్తూ ఊరేగింపులుగా సమీపంలోని ప్రభుత్వకార్యాలయాలవద్దకు వెళ్ళి పైరాయింపు సత్యాగ్రహాన్ని ప్రారంభించారు.

తిరువనంతపురంలోని సచివాలయ కార్యాలయ ఎదుట మిగతా 8 జిల్లాలలోని జిల్లా కార్యాలయాలు, తాలూకా ఆఫీసుల ఎదుట ప్రదర్శకులు సత్యాగ్రహం చేశారు.

క్విలన్‌లో ప్రదర్శన

క్విలన్‌జిల్లాలో మొత్తం 803 మంది, పాల్ఘాట్‌జిల్లాలో 107 మంది ఆయా ప్రాంతాలలోని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట సత్యాగ్రహం చేశారని పి. టి. ఐ. విలేకరి తెల్పుతున్నారు.

అలెప్పీజిల్లా ప్రధాన కార్యాలయం ఎదుట జిల్లాలోని మరో 5 కేంద్రాలలోను 800 మంది కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలు వలంటీర్లు అధిక ధరలకు నిరసనగా సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన కార్యాలయం ఎదుట జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. వి. వదాకన్ నాయకత్వాన 320 మంది కార్యకర్తలు సత్యాగ్రహం చేశారు. పులికున్ను తాలూకా కార్యాలయంఎదుటజరిగినసత్యాగ్రహ ప్రదర్శనలో స్త్రీలు అత్యధికసంఖ్యలో పాల్గొన్నారు.

త్రిచూర్‌జిల్లా ప్రధాన కార్యాలయం ఎదుట మూడువందలమంది కమ్యూనిస్టు కార్యకర్తలు సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

చవ్వాట్ ఇరింజలకూడ, క్రాంగనూర్ తాలూకా కేంద్రాలలోకూడా వందలాది కార్యకర్తలు సత్యాగ్రహం చేశారు.

తిరువనంతపురంలో

తిరువనంతపురం సచివాలయం ఎదుట 3 దళాలుగా మొత్తం 500 మంది సత్యాగ్రహం చేశారు. అందులో 150 మంది ఒక దళంగా ఏర్పడి రోజంతా నిరాహారవ్రతం సల్పారు.

తిరుపతి యూనివర్శిటీ కళాశాలల్లో సమ్మె

డిటెన్షన్ విధానానికి నిరసనగా

విజయవాడ, ఆగస్టు 9

డిటెన్షన్ విధానానికి నిరసనగా విద్యార్థి కార్యాచరణసమితి నిర్ణయాను సారం తిరుపతి విశ్వవిద్యాలయానికి అనుబంధంగా వున్న వివిధ కళాశాలలో నేడు నిరవధిక సమ్మె ప్రారంభమయినట్లు వార్తలందాయి.

కర్నూల్‌లోని ఉస్మానియా కళాశాలలో 600 మంది విద్యార్థులు సమ్మె చేశారు.

డిటెన్షన్ విధానం రద్దుచేయాలి అంటూ నినాదాలిస్తూ ప్రశాంతంగా నగర వీధుల్లో ఊరేగింపు జరిగింది.

అనంతరం జరిగిన బహిరంగసభలో స్థానిక కార్యాచరణ సంఘాన్ని ఎన్నుకున్నారు. ప్రదేశ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. సుధాకరరెడ్డి మరో యిద్దరు విద్యార్థి నాయకులు సభలో ప్రసంగించారు.

సమ్మె సందర్భంగా అధికారులు బందోబస్తు కోసం అంటూ ఆయుధాలు ధరించిన వంద మంది పోలీసులను రప్పించారు.

నెల్లూరుజిల్లా కావలి కళాశాలలో విద్యార్థులు నేడు సమ్మె చేశారు. నేడు ఒక్కవిద్యార్థికూడా కాలేజీకి వెళ్ళకుండా కాలేజీ విద్యార్థుల తలిదండ్రులూ, పోషకులూ అన్నివర్గాలప్రజలూ విద్యార్థుల ఆందోళనపట్ల తమ సానుభూతిని వెల్లడిస్తున్నారు.

నిజాంసాగర్ ప్రాజెక్టు కార్మికుల వేతనాలసమ్మె: పూర్వపు హైద్రాబాద్ కరెన్సీ లెక్కనే జీతాలు చెల్లిస్తున్నందుకు నిరసన

నిజామాబాద్ ఆగస్టు 9

నిజాంసాగర్ ప్రాజెక్టు కార్మికులు వెయ్యి మంది, ఈ నెల 5 వ తేదీన తమ యూనియన్ పిలుపునందుకుని జూలైనెల జీతాలను తీసుకొనేందుకు నిరాకరించారు.

హాలీ (పూర్వపు హైదరాబాదు) సూరకం రద్దయి యేండ్లు గడిచినా, యిప్పటికీ అదే లెక్కన యిస్తున్న తమ జీతాలను ఐ. జి. (భారత నాణెం) లోనికి మార్చాలనీ బకాయిలు చెల్లించాలనీ వారు చాలా రోజులుగా ఆందోళన చేస్తున్నారు. ప్రాజెక్టు వందు అమలు జరపాలనీ యూనిఫారాలు యిప్పించాలనీ కోరుతూ వున్నారు.

కార్మికులు తమ కోర్కెలను తెలియజేస్తూ ముఖ్యమంత్రికి యిప్పటివరకు వెయ్యి కార్డులు రాశారు.

ఆగస్టు 15 వ తేదీలోగా పై కోర్కెలు తీర్చబడకపోతే సామూహిక నిరాహారవ్రతం జరిపించేటందుకు నిజాంసాగర్ ప్రాజెక్టు ఎంప్లాయీస్ యూనియన్ నిర్ణయించిందని ప్రధాన కార్యదర్శి శ్రీ వేమూరి బాలయ్య వ్రాస్తున్నారు.


మీరు యాక్టు చేసిన ప్రతి పిక్చర్ చూస్తున్నాను సార్
పాతాళ భైరవి బంగారుపాప సాక్షాత్కారం
అన్ని సినిమాలు చూశాను సార్
'బాగున్నాయా?'
ఓ బ్రహ్మాండం సార్
పద్మనాభం సమర్పించు
రేఖా మురళీ ఆర్ట్స్
దేవత
దర్శకత్వం: కె. హేమాంబరధరరావు
నిర్మాత: పురుషోత్తం
వాహిని

విశాలాంధ్ర

విశ్వవిద్యాలయాలపై ప్రభుత్వ పెత్తనం

ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వ విద్యాలయాల పరిపాలనా వ్యవహారాలను క్రమబద్ధంచేసే పేరుతో ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బిల్లు పరిస్థితులను బాగు చేయడానికి బదులు విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తి పూర్తిగా అదృశ్యమై అవి ప్రభుత్వ శాఖలుగా మారిపోయేందుకు మాత్రమే దోహదం చేయగలదు

విశ్వవిద్యాలయ కేంద్రాలలో మాత్రమేకాక, ఇతర కళాశాలల్లో కూడా పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులను ఏర్పరచేందుకు ఈ బిల్లు అవకాశం కల్పిస్తున్నది విద్యా వ్యవహారాలతో ప్రత్యక్షంగా సంబంధంలేని సెనేట్ సభ్యుల సంఖ్యను తగ్గించాలనికూడా ఈబిల్లు ప్రతిపాదిస్తున్నది

పై సూచనలు మంచివే

కాగా ఈ బిల్లులోని ప్రధానమైన అంశం విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని నియామకానికి సంబంధించినది

విద్యావేత్తల పానెల్‌లోనుండి ఒకరిని వైస్‌ఛాన్సలర్‌గా గవర్నర్ ఎన్నికచేసే ఏర్పాటు ప్రస్తుతం అమలులోఉన్నది దానికి బదులు గవర్నరే, వైస్‌ఛాన్సలర్‌ను నియమించే పద్ధతిని ఈబిల్లు ప్రవేశపెడుతున్నది

ఈ సూచన పూర్తిగా అభ్యంతరకరం

1958కి పూర్వం సెనేటు సభ్యులే విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని ఎన్నిక చేసే పద్ధతి ఆంధ్ర విశ్వవిద్యాలయంలో, అమలులో ఉండేది ఆ పద్ధతి క్రిందనే, డాక్టర్ సి. ఆర్. రెడ్డి, రాధాకృష్ణన్, శ్రీకృష్ణలాంటి ప్రముఖ విద్యావేత్తలు వైస్ ఛాన్సలర్లుగా ఎన్నికై, విశ్వవిద్యాలయాభివృద్ధికి ఎంతో కృషిచేశారు

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల్లోను ఒకే పద్ధతి ప్రవేశపెట్టే పేరుతో, ఆంధ్రప్రభుత్వం 1958లో పై పద్ధతిని రద్దుచేసింది విద్యావేత్తల పానెల్ నుండి ఒకరిని గవర్నర్ ఎన్నిక చేసే పద్ధతి ఆంధ్ర శ్రీవెంకటేశ్వర ఉస్మానియాలు మూడింటిలోనూ ఏర్పడ్డది

ఈ పద్ధతివల్ల సత్ఫలితాలకంటె దుష్ఫలితాలే కలిగాయి ఉపాధ్యక్షుని నియామకంతో విశ్వవిద్యాలయాలలో ప్రభుత్వ జోక్యం ఎక్కువైంది పరిపాలనా వ్యవహారాలలో నిజాయితీ పెరగకపోగా, ఆశ్రిత పక్షపాతం హెచ్చింది గత నాలుగేండ్లుగా ఆంధ్ర విశ్వ విద్యాలయ పరిపాలనా వ్యవహారాల స్థాయి ఆనాటికానాడు క్షీణించిపోవటం ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ

ప్రభుత్వం నేడు ప్రతిపాదించిన మార్పు ద్వారా విశ్వవిద్యాలయ వ్యవహారాలలో ఇప్పటికే మితిమీరిపోయిన ప్రభుత్వ జోక్యం ఇకముందు మరీ ఎక్కువౌతుంది. ప్రభుత్వ పెత్తనం ఏర్పడుతుంది అవినీతి, ఆశ్రిత పక్షపాతం, పెరుగుతాయి

సెనేటు, సిండికేటు సమావేశాలు ఇప్పటికే హాస్యాస్పదంగా తయారయ్యాయి ఆ సమావేశాలకు అధ్యక్షత వహించే ఉపాధ్యక్షుడు ఆ సంస్థలకు కాక రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే బాధ్యుడైనందున ఈ వైపరీత్యం ఏర్పడుతున్నది ఇకముందు ఈ పరిస్థితి మరింతవిషమిస్తుంది ఏమంటే ఉపాధ్యక్షుడు ఇకముందు సరాసరి గవర్నర్‌చే మాత్రమే నియమించబడతాడు

పరిపాలనా వ్యవహారాలలో తన ఆధిపత్యాన్ని మరింత పెంచటానికి ఇంతగా తాపత్రయ పడుతున్న ప్రభుత్వం. విశ్వవిద్యాలయాలలో విద్యాస్థాయి పరీక్షల పద్ధతి మొదలైన అంశాలను గురించి ఆలోచించటమే లేదు

డిగ్రీ కోర్సులో ఈనాటికీ డివిజన్ పద్ధతి కొనసాగుతున్నది ఇందుకు నిరసనగా గత సంవత్సరం ఆంధ్ర ప్రాంతంలో కళాశాలల విద్యార్థులు సమ్మె చేయగా ఆ ఏటికి డివిజన్ పద్ధతి రద్దయిందేగాని శాశ్వతంగా రద్దుకాలేదు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఇదే సమస్యపై విద్యార్థులు ప్రస్తుతం సమ్మె చేస్తున్నారు ఉస్మానియాలోనూ డివిజన్ పద్ధతి అలాగేవుంది.

డిగ్రీ కోర్సులో వేర్వేరు విభాగాలలో ఒక విద్యార్థి తప్పినా మరునటి సంవత్సరం పైతరగతులకు హాజరవుతూ తప్పిన విభాగాలను పూర్తి చేసుకునే అవకాశం, ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఉన్నది శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో అది అవకాశం పాక్షికంగా మాత్రమే ఉంద

ఇలాగే విద్యావిధానం, పాఠ్యాంశాలకు సంబంధించి కూడా, ఎవరికి తోచిన పద్ధతిని వారు అనుసరిస్తున్నారు ఒక క్రమపద్ధతి లేదు

కాగా ఆ సమస్యే ప్రభుత్వానికి పట్టలేదు ఉపాధ్యక్షుని గవర్నర్ నామినేట్ చేసే పద్ధతిద్వారా, విశ్వ విద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తిని పూర్తిగా హరించే విషయంలో మాత్రమే ప్రభుత్వం 'క్రమబద్ధత ప్రదర్శిస్తున్నది

విశ్వవిద్యాలయాలలో మాతృభాషలో విద్యాబోధన జరగాలనే లక్ష్యాన్నైతే ప్రభుత్వం చేపట్టింది కానిదానిని ఆచరణలో పెట్టేందుకు ఏవి చర్యలూ తీసుకోవటంలేదు ఆ ప్రస్తావనే ప్రభుత్వం ప్రస్తుతం ప్రవేశపెట్టిన బిల్లులో లేదు

కనుకనే, శాసనసభలోనూ మండలిలోనూ అన్ని ప్రతిపక్షాలవారు, విశ్వవిద్యాలయాలసవరణ బిల్లును వ్యతిరేకించారు తమకు సంఖ్యా బలం ఉన్నందున ప్రభుత్వం ఈ బిల్లును సెలక్టు కమిటీకి పంపి, తన కిష్టమైన రూపంలో చివరకు ఆమోదింప చేయవచ్చు

కాని ఈ మార్పులవల్ల విశ్వవిద్యాలయాల పరిపాలనాస్థాయి బాగుపడటానికి బదులు మరింత క్షీణించటం మాత్రం తథ్యం

గౌతమీ, కృష్ణలలో బోటు ప్రమాదాలు

శాసనసభలో

ముఖ్య మంత్రి సమాధానం

హైదరాబాద్ ఆగస్టు 9

బాడరేవువద్ద గౌతమీనదిలోనూ విజయవాడవద్ద కృష్ణానదిలోను జరిగిన ఘోరమైన బోటు ప్రమాదాలకు సంబంధించిన ప్రశ్నలకు నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానంచెబుతూ అనకట్టదిగువన పనిచేసే బోట్లకు లైసెన్సులు ఇవ్వాలని బోట్లలో తగినన్ని లైఫ్‌బెల్టులు ఏర్పాటుచేయాలని ఆదేశాలిచ్చామని అన్నారు.

శ్రీ యస్ జగన్నాధం మరో 9 మంది ఇచ్చిన ప్రధాన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ ఏప్రిల్ 12న గౌతమీ నదిలో జరిగిన ప్రమాదంలో 27 గురు మరణించారని, ఏప్రిల్ 15న కృష్ణా నదిలో జరిగిన దుర్ఘటనలో 18 మంది మృతిచెందారని చెప్పారు

గౌతమీనదిలో బోటుప్రమాదం ముఖ్యంగా ఇంజను బోట్లను కట్టిన గుంజ విరిగిన కారణంగా జరిగిందని తర్వాత రెండు బోట్లలోని ప్రయాణీకుల తొక్కిసలాట వల్ల బోటు నడిపేవారు ఆ బోటు మీదకు ఈ బోటు మీదకు దుముకటం ద్వారా ప్రమాదము జరిగిందని ఆయన చెప్పారు

కృష్ణానదిలో బోటు ప్రమాదం బోటును [illegible] నిర్వాహకుల, నిర్లక్ష్యం వలన బోట్లలో ఎక్కువమందిని ఎక్కించటంవల్ల సంభవించిందని ముఖ్యమంత్రి తెల్పారు

దీనిపై సభ్యులనుండి వచ్చిన పెక్కు అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ బోటు తిరిగివచ్చేప్పుడు, గాలి వీచటం అనుకూలంగా లేదని, ప్రమాదాన్ని గుర్తించి బోటు నడిపేవారు ప్రయాణీకులను దిగవలసిందిగా కోరారని దాని ఫలితంగా 14 మంది మాత్రమే బోటు నుండి దిగారని మిగతావారు బోటు నడిపేవారల కోరికను మాటలను పెడచెవిని పెట్టారని ముఖ్య మంత్రి చెప్పారు

దానిపై కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి గతంలో ఈలాంటి విషాద సంఘటనలు జరిగినప్పుడు ఇదే విధమైన సమాధానాలు చెప్పారని భవిష్యత్తులో కూడా ఈలాటిసమాధానాలనే చెప్తారా అని సూటిగా ప్రశ్నించారు భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా నివారించేందుకు ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోనున్నదో తెల్పకోరుతున్నానని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో స్పీకరు జోక్యం కలిగించుకొని 'ముందు ముందు జరిగే వాటికి కూడా ఇదే సమాధానం వస్తుంది అని వ్యాఖ్యానించారు. (పి. టి)

డాక్టర్ అహమ్మద్ యుగోస్లావ్ పర్యటన

బెల్‌గ్రేడ్ ఆగస్టు 9

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యదర్శి వరసభ్యులైన డాక్టర్ జడ్. ఎ. అహమ్మద్ వారంరోజులపాటు యుగోస్లావియాలో జరిపిన పర్యటన నేటితో ముగిసింది.

యుగోస్లావ్ కమ్యూనిస్టులీగ్ కేంద్రకమిటీ ఆహ్వానంపై డాక్టరు అహమ్మద్ ఈ పర్యటన జరిపారు.

విశాలాంధ్ర సర్క్యులేషన్ పెంపుదల ఉద్యమం

ఆగస్టు మాసాంతం వరకూ కొనసాగించాలనీ, 4 వేలవరకు పెంచాలనీ, ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, ఆగస్టు 8

జూన్ 22 నుండి జులై ఆఖరువరకు కొనసాగిన విశాలాంధ్ర సర్క్యులేషన్ పెంపుదల ఉద్యమం ఫలితంగా సర్క్యులేషన్ రెండువేల నూటఅరవై అరు కాపీలు పెరిగింది కాని ఈ ఉద్యమంలో చాలా పార్టీ శాఖలు కదలలేదు కదలి పనిచేసినచోట ప్రజాదరణ విస్తారంగా లభిస్తున్నట్లు అనుభవమే రుజువు చేస్తున్నది కనుక విశాలాంధ్ర సర్క్యులేషన్ పెంపుదల ఉద్యమం ఆగస్టు మాసాంతంవరకు కొనసాగాలని ఇదివరకే కదిలి పనిచేసిన యూనిట్లు కదలని యూనిట్లూ అన్నీకలిసి సర్క్యులేషన్‌ను నాలుగువేలకు పెంచాలనే లక్ష్యంతో కృషిచేయాలని హైదరాబాద్‌లో ఆగస్టు 4 నుండి 8 వ తేదీవరకు సమావేశమైన ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గం విజ్ఞప్తి చేసింది

ఆ విజ్ఞప్తిలో ఇలా ఉంది:

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి విశాలాంధ్ర పత్రిక సర్క్యులేషన్ పెంపుదలకుగాను జూన్ 22 తేదీనుండి జూలై 22 వరకూ విశాలాంధ్ర మాసోత్సవంగా జరపవలెనని పిలుపు ఇచ్చింది. ఆ మాసోత్సవం ఫలితంగా విశాలాంధ్ర సర్క్యులేషన్ రెండువేల నూట అరవై అరు కాపీలు పెరిగింది. అందుకో సంవత్సర అర్ధసంవత్సర మూడుమాసాల చందాలు 399 చేరినవి నగదు రూపంలో 19 వేలరూపాయలు విశాలాంధ్ర ఆఫీసుకు చేరినవి.

కొన్ని పార్టీ యూనిట్లు అపూర్వప్రాయంగా కదలి తమ రాజకీయ పరిధులను దాటాయి మరికొన్ని కదలలేదు కృష్ణాజిల్లాలో కొంతవరకూ తగిన కృషిజరిగింది. ఈ ఉద్యమంపైన కార్యకర్తలను కేంద్రీకరింప చెయ్యడంలో ఈ జిల్లా నాయకత్వం విజయం సాధించింది అందుచేత ఆ జిల్లాలో సర్క్యులేషన్ మొత్తం 868 కాపీలు పెరిగింది

అలాగే ఇతర జిల్లాలలో మరికొన్ని యూనిట్లు కూడా ప్రశంసనీయంగా పనిచేశాయి ఏలూరు నందిగామ భువనగిరి, కరీంనగర్ ప్రొద్దుటూరు నగరలో మంచికృషి జరిగింది కడప కరీంనగర్ జిల్లా కోటా పూర్తి అయ్యాయి నల్గొండ నిజామాబాదు కర్నూలు, అనంతపురం కోటాలు దాదాపు ముప్పాతిక పూర్తి చేసుకొనినవి.

కాని రాష్ట్రంలోని తాలూకా కమిటీలలో మెజారిటీ కమిటీలు ఈ ఉద్యమంలో పాల్గొనలేదు విశాఖజిల్లా పూర్తిగాపాల్గొనలేదు తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు గుంటూరు. వరంగల్ నెల్లూరు జిల్లాలు యీ ఉద్యమాన్ని ఉపేక్ష చేశాయి తమ కోటాలో సగం కూడా పూర్తి చేయ్యలేదు. రాజమండ్రి, ఏలూరు కాకినాడ విశాఖ నెల్లూరు వంటి పట్టణాలలో కృషి ఏమీ జరగలేదు ఇవన్నీ చాల ప్రధానమైన యూనిట్లు పాఠకుల సంఖ్యా బలమూ ప్రజా పలుకుబడి గల ప్రదేశాలు. పార్టీ యూనిట్లన్నీ కదిలి పనిచేస్తే విశాలాంధ్ర సర్క్యులేషన్ 4 - 5 వేలు పెంచగలమని ఈ మాసోత్సవపు అనుభవం రుజువు చేస్తున్నది. కానీ అనేక యూనిట్లు ఇంత వారం వరకూ కదలలేదు ఇప్పటికి వచ్చిన ఫలితాలు దాదాపు అన్ని ఒక భాగపు కృషివే

అందుచేత ఈ కృషి ఇంతటితో ఆగనవసరం లేదు ఇదివరకే కదిలిన యూనిట్లు తమ కృషిని కొనసాగించాలి ఇంకా కదలని యూనిట్లు వెంటనే పూను వేసుకుని కదలాలి విశాలాంధ్ర సర్క్యులేషన్ నాలుగువేలకు పెంచాలనే లక్ష్యంతో అందరూ పనిచెయ్యాలి ఆగస్టు నెలాఖరు వరకూ ఈ కృషి సాగించాలి ఇంతవరకూ ఈ ఉద్యమంలో పాల్గొనని యూనిట్లు కార్యకర్తలు ముఖ్యంగా జిల్లా తాలూకాల నాయకత్వం ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తమ కర్తవ్యాన్ని నెరవేర్చాలి.

విశాలాంధ్ర సర్క్యులేషన్ పెంచడం కమ్యూనిస్టుల [illegible] రాజకీయ కర్తవ్యం పార్టీ రాజకీయ విధానాల వ్యాప్తికోసం, ప్రజాతంత్ర ఉద్యమాల పురోగమనంకోసం మార్క్సిస్టు లెనినిస్టు భావాల ప్రచారంకోసం ప్రజాహక్కుల రక్షణకోసం కాంగ్రెసు ప్రభుత్వపు ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించటంకోసం జరిగే కృషిలో భాగమే 'విశాలాంధ్ర సర్క్యులేషన్ పెంపకం. అందుచేత ప్రజాతంత్రవాదులందరూ ఈ కృషికి తోడ్పడాలని కమ్యూనిస్టు కార్యకర్తలందరూ దాన్ని విజయవంతం చెయ్యడానికి దీక్షతో పనిచెయ్యాలని ప్రదేశ్ కార్యవర్గం విజ్ఞప్తి చేస్తున్నది.

ముఖా ముఖి...

దేశభక్తి అంటే భక్తి గురించి మన పరిపాలకులు ఈ మధ్య ఎక్కువగా ప్రచారం చేస్తూండటంలో తమ అధికార ప్రచార శాఖా ఆకాశవాణి ద్వారా విపరీత ప్రచారం చేయిస్తూండటంలో, లోతైన అంతర్యం తెలియటంలేదు

మహాకవి గురజాడ చెప్పినటు దేశభక్తి, దేశాన్ని ప్రేమించు జేస్తుంది మంచి అన్నది పెంచుతుంది మతం వేరైనా మనుషులందర్ని కలుపుతుంది

దేశాన్ని ప్రేమించినవాడు ప్రజలను ప్రేమిస్తాడు ప్రజల కష్టాలను పంచుకుంటాడు ప్రజలకు న్యాయం చేకూర్చడానికి ప్రజలకు జరిగే అన్యాయాన్ని ఎదిరించడానికి సమకడతాడు స్వార్థానికి ప్రజలను వంచించడు అధికారంకోసం పదవులకోసం ఆత్మవంచన చేసుకోడు.

అసలు మనదేశానికి స్వాతంత్య్రం తెచ్చింది దేశభక్తి ఉద్యమమా లేక భక్తి ఉద్యమమా? బానిసత్వంనుండి భారతజాతి ఏను ముక్తి చెందింది త్యాగం రుధిరం స్వేదాలతోనా? లేక భజనలు స్తుతిపాఠాలు, తీర్థోత్సవాల కార్యక్రమాలతోనా?

జాతీయ స్వాతంత్య్రోద్యమ మహోద్యమంలో జాతి, మత, కులవిభేదాలను విస్మరించి లాఠీలు ఉరికంబాలు కాల్పులను ఎదుర్కొని, భగత్‌సింగ్‌లు జతీన్‌దాసులు ఈ మహా విప్లవంలో ప్రాణం విడిచితే అనేకులు హిందూ ముస్లిం సర్వమతం భారతజాతి దేశభక్తితో ఐక్యమై పులకితమైతే ఆదేశనా జాతియావత్తూ దశదిశల వెలుగు బాటలను పరిచింది!

ఐతే దేశభక్తికి భక్తితో పె సంబంధం ఉందా? ముమ్మాటికీలేదు భక్తి వ్యక్తి విశ్వాసానికి సంబంధించింది. వ్యక్తి వ్యక్తికీ భిన్న విశ్వాసాలుంటాయి మతం మతానికి విశ్వాసాలు వేరవుతాయి భక్తిభావం సామూహికమైనది కాదు వ్యక్తి మాత్రమైనది

భక్తి విశ్వాసాలు, మత విశ్వాసాలు ఒక దేశాన్ని ఎప్పుడూ ఏకంచేయలేవు, చేయలేదు మతం కులం భక్తి దేశంలో అడ్డుగోడలు పెడితే మనిషికి మనిషికి మధ్య జాతి జాతికి మధ్య నిలిస్తే దేశభక్తి ఈ అడ్డగోడలను కూల్చివేసింది ఇది చారిత్రక సత్యం భారత జాతీయోద్యమం దేశ దేశాల స్వాతంత్య్రోద్యమాలు నిరూపించిన సార్వజనీనసత్యం!

* * *

జాతీయ స్వాతంత్య్ర సంపాదనానంతరం దేశభక్తికి ప్రాధాన్యత తగ్గించి భక్తిని ఆ స్థానంలో మన పరిపాలకులు ప్రతిష్ఠించ చూడటానికి కారణం ఏమిటి?

ఈనాడు దేశభక్తి అంటే సామాజిక న్యాయం సమకూర్చడం; ఆర్థిక సమానత్వం చేకూర్చడం మనిషిని వేరొక మనిషి పీడించే సాంఘిక దుర్నీతిని రూపుమట్టించడం; సంఘవ్యతిరేకుల ఆట కట్టించడం!

దేశభక్తి ప్రపూర్ణులైనవారు పసిపిల్లలు పాలులేక ఆక్రందనాలు చేస్తూంటే పాలడబ్బాలు దాచి బ్లాక్‌మార్కెట్టో అమ్మలేరు అమ్మనివ్వరు

దేశభక్తితో ఉత్తేజితులైనవారు రెండు చేతులా అక్రమార్జనకు తలపడి అడ్డదారులు తొక్కలేరు తొక్కనివ్వరు; ఇసుకపాలు ఎక్కువవేసి కూలిపోయే ప్రాజెక్టులు ఢాములు కట్టలేరు, కట్టనివ్వరు; ఒక్కవర్షానికి కరిగిపోయే రోడ్లు నిర్మించలేరు నిర్మించనివ్వరు మందుబిళ్ళల్లో మట్టికల్పి మంచినూనెలో పొగాకు విత్తుల నూనెకలిపి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడరు ఆడనివ్వరు; స్త్రీలు బ్రతుకుదెరువుకోసం బజారుల్లో తమ శీలాలను అమ్ముకుంటూంటే, తన భార్య మెడలో బొమ్మలు దిగవేయడానికి, నక్లెసులు లైసెన్సులు అందాలు పట్టరు పట్టనివ్వరు:

ఒక్కమాటలో, అశేష జనసామాన్యం అన్నం, బట్టలేక అలమటిస్తూంటే కోట్లను చేజిక్కించుకునే అధమాధములు కాలేరు కానివ్వరు:

దేశభక్తి భావం ఈ అన్ని అక్రమాలకు అవినీతులకు అధర్మాలకు విరుద్ధమైనది: వ్యతిరేకమైనది మనిషిలో స్వార్థాన్ని ప్రలోభాన్ని అణచి సామాజిక దృష్టిని, చైతన్యాన్ని రగుల్కొల్పేది.

ప్రజలలో ఇటి సామాజిక చైతన్యంకలిగి దేశభక్తి ప్రేరితులు కావడం ఎవరికి నష్టం? ఎవరికి ప్రమాదకరం?

అక్రమార్జన చేసేవారికి నష్టం; బ్లాక్ మార్కెటీర్లకు ప్రమాదం బ్లాక్‌మనీ స్వాములకు విపత్కరం; కోట్లు గడించే అధమాధముల బొక్కసాలకు ప్రాణాంతకం; ఈదోపిడీవర్గాలకు కాపలా కాచే వారికి, వారి కొమ్ముకాసేవారికి హానికరం:

* * *

అందుకే నేడు దేశభక్తిని ఉన్నత స్థానంలో ప్రతిష్ఠించడం మాని ఆ స్థానాన్ని భక్తితో భర్తీ చేస్తున్నారు మన పరిపాలకులు!

అందుకే ఆకాశవాణిలో ఉదయమే మనకు దేశభక్తి ప్రబోధ గేయం వినపడక [illegible] అందుకే గుత్త వ్యాపార వర్గాలు 'భక్తి' ప్రచారం భక్తి ఉద్యమాలు వెలుస్తున్నాయి ఈనాడు దాదాపు వెలుస్తున్నాయి వ్యాపారానికి భక్తి; ఉద్యోగ ప్రమోషను పొందడానికి భక్తి; కంట్రాక్టులో లాభం రావడానికి భక్తి, ఎన్నికలలో నెగ్గడానికి భక్తి; లాటరీలో గెల్వాలంటే భక్తి: సినిమా చిత్రం రజతోత్సవం చేసుకోవాలంటే భక్తి మంత్రి పదవి రావడానికి భక్తి; బ్లాక్ మనీతో బ్లాక్‌గా తయారవుతున్న భక్తి!

ఈ వ్యాపార భక్తి అనుగుణ నీతిలేదు నిజాయితీలేదు ధర్మంలేదు న్యాయంలేదు లేకపోయినా బాధలేదు పాపాలు ఎన్నిచేసినా క్షాళనంచేసేదిభక్తి: అందుచే ఎన్ని పాపాలు చేస్తే!

* * *

మన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారు యాదగిరి గుట్టమీద ఆగస్టు 8 వ తేదీన మాట్లాడుతూ ప్రజలను అదుపులో వుంచ గలిగింది క్రమశిక్షణను కలిగించగలిగిన దైవ భక్తి పాపభీతి దైవభీతి దేశంలో దైవభక్తి హెచ్చుతూండటం మన అదృష్టం వ్యక్తినేగాక సంఘాన్ని కూడా అదుపులో ఉంచేది దైవభక్తే అని అన్నారు

బహుశా ఈనాడు దేశంలో పెద్దల్లో స్వైరవిహారం చేస్తున్న అవినీతిపరిస్థితి అందుకే తార్కాణం కాదేమో!

— సాక్షి

టర్కీ ప్రధానికి క్రెమ్లిన్‌లో విందు

మాస్కో, ఆగస్టు 9

సోవియట్ యూనియన్‌ను సందర్శిస్తున్న టర్కీ ప్రధాని సౌత్ హయిరి గుర్‌ప్లూ గౌరవార్థం సోవియట్ ప్రభుత్వం నేడు క్రెమ్లిన్ భవనంలో విందు ఏర్పాటు చేసింది.

గత మున్నయ్యేళ్ళ కాలంలో రష్యాను సందర్శించిన టర్కీ ప్రధాని ఈయనే

క్రెమ్లిన్ విందుకు సోవియట్ ప్రధాని కొసిగిన్ ఇతర సోవియట్ నాయకులు హాజరయ్యారు టర్కీప్రధాని సోవియట్‌నాయకులతో చర్చలు ప్రారంభించారు చర్చల వివరాలేమిటో మాత్రం తెలియలేదు

అనంతపురం సర్వీస్‌హోంలో స్త్రీ మృతి

విషప్రయోగంవల్ల కాదని శాసనసభలో మంత్రి శ్రీమతి సదాలక్ష్మి ప్రకటన

హైదరాబాద్ ఆగస్టు 9

అనంతపురంలోని సర్వీసు హోంలో శ్రీమతి నాగరత్నమ్మ, ఆహారంలో విషం కలపడం మూలంగా మృతి చెందిందన్న విషయాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి నిరాకరించారు

ఈ విషయమై శ్రీ టి సి వెంకన్న ప్రవేశపెటిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ మంత్రి శ్రీమతి సదాలక్ష్మి పైవిధంగా అన్నారు

ఈ సంవత్సరం జూలై 31వ తేదీన శ్రీమతి నాగరత్నమ్మకు జబ్బుచేసిందని ఆమెను వెంటనే సిబ్బంది అనంతపురం ఆస్పత్రిలో చేర్పించారని అన్నారు ఆస్పత్రిలో చేర్పించిన కొన్నిగంటలలోనే ఆమె మరణించినదని వైద్యంతో ప్రయోజనం లేకపోయిందని చెప్పారు

ఆమె మృతి సహజంగానే సంభవించిందని చికిత్సచేసిన డాక్టరు ధృవీకరించి నప్పటికీ, పోలీసులు శవపరీక్ష జరిపించారని జీర్ణకోశంలోని పదార్థాన్ని పరీక్షనిమిత్తం చీఫ్ కెమికల్ ఎగ్జామినరుకు పంపారని ఆ రిపోర్టు ఇంకా రాలేదని రిపోర్టు అందిన తర్వాతనే ఆమె సహజంగా మరణించిందా లేక ఇతర కారణాల మూలంగా మరణించిందా అన్న విషయం తేలుతుందని అన్నారు

శ్రీమతి నాగరత్నమ్మను భర్త వదలి వేయడంతో జిల్లా సాంఘిక సంక్షేమాధికారి సిఫారసుపై ఆమెను 'సర్వీస్ హోం'లో చేర్చుకోవడం జరిగిందని చెప్పారు

1964 నవంబరులో శ్రీమతి నాగరత్నమ్మకు గొంతులో ఆపరేషన్ చేశారన్నారు

ఈ తీర్మానంలో పేర్కొన్నటుగా కామాక్షి గాని మరే ఇతర వ్యక్తిగానీ మరణించలేదని తమతోపాటుగా వున్న వ్యక్తి మరణించిందన్న వార్త వినడంతోనే శ్రీమతి కామాక్షి, రోషనబి మరో ముగ్గురు దిగ్భ్రాంతికి లోనయ్యారని వీరిని ఆస్పత్రిలో చేర్చడం జరిగిందని వారు కోలుకుంటున్నారని మంత్రి చెప్పారు.

సర్వీసు హోంలోని స్త్రీ మరణించినట్లు తెలియగానే సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరుతోపాటు తను కూడా అక్కడికి వెళ్ళి దర్యాప్తు జరిపానని, ఈ విషయమై సర్వీసు హోం సూపరింటెండెంటు పంపిన నివేదికలోని అంశాలు యదార్థమని తెలుసుకున్నానని ఆమె చెప్పారు.

దీనికిముందు శ్రీ టి సి వెంకన్న తన తీర్మానంపై ప్రసంగిస్తూ అనంతపురంలో సాంఘిక సంక్షేమ శాఖవారు నిర్వహిస్తున్న 'అనాధ శరణాలయం' లో వున్న శ్రీమతులు నాగరత్నమ్మ, కామాక్షమ్మ అనేవారు అసాధారణ పరిస్థితిలో చనిపోయారనీ వీరి మృతికి ఆహారంలో విషప్రయోగం జరగడం కారణమని అనుమానించ బడుతున్నదనీ అన్నారు. ఈ విషయమై ప్రభుత్వం విచారణ జరిపినదీ లేనిదీ తెలపాలని ఒకవేళ దర్యాప్తు జరిగివుంటే దానికి సంబంధించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకొన్నది కూడా తెల్పాలనీ డిమాండ్ చేశారు.

ధాన్యంవర్తకంలో సగభాగం సహకార సంస్థలు చేపట్టాలి

లేకుంటే వర్తకుల దోపిడీ నిర్విఘ్నంగా సాగుతుందని శ్రీ ఎస్ కె డే

న్యూఢిల్లీ ఆగస్టు 9

దేశంలో ఆహారధాన్యాల వ్యాపారాన్ని నాలుగోవంతునుండి సగభాగం వరకు సహకార రంగం చేపట్టనంత వరకూ వర్తకులు యథేచ్ఛగా దేశాన్ని కొల్లగొడుతూనే వుంటారని కేంద్ర సమాజాభివృద్ధి సహకారశాఖా మంత్రి శ్రీ యస్ కె డే నేడిక్కడ అన్నారు

ఆహార ధాన్యం పంటకాన్ని గుప్పిటలో వుంచుకున్న వర్తకులకు అన్ని స్థాయిలలోనూ సంబంధాలు ఉన్నాయని వారు [illegible] చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు.

ప్రయివేటు వాణిజ్యానికి సమర్థవంతమైన పోటీని నెలకొల్పకపోతే ఈ వర్తకులు సహకార రంగాన్ని దెబ్బతీసి తమ అవినీతి పద్ధతులద్వారా దేశాన్ని కొల్లగొడుతూనే వుంటారని ఆయన హెచ్చరించారు

జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటుచేసిన మార్కెటింగ్ ఫెడరేషన్ సహకార సంఘాల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ల జాయింట్ రిజిస్ట్రార్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ డే పైవిధంగా అన్నారు ఈ సమావేశం మూడురోజులపాటు జరుగుతుంది

"దేశంలో మిగులుపంట వుంది. గత సంవత్సరం ఆహార ధాన్యాలను అపారంగా దిగుమతి చేసుకున్నాం. అయినప్పటికి ఇంకా బహిరంగ మార్కెట్టులో ఆహార ధాన్యాల కొరత ఏర్పడింది ఇది దేశానికి విచిత్ర పరిస్థితి' అని ఆయన అన్నారు

ప్రభుత్వం వర్తకులకు లొంగిపోరాదు లేదా ప్రభుత్వ రంగంలో సమర్థవంతమైన పంపిణీ యంత్రాంగాన్ని నిర్మించాలి ఇది ఒక్కటే ప్రత్యామ్నాయ మార్గం అని ఆయన అన్నారు.

ఆహార ధాన్యాల పంపిణీకోసం ప్రభుత్వ రంగం ఏర్పాటుచేసిన యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయ లేదని కొన్ని విదేశాల అనుభవం రుజువుచేస్తున్నదని అందుచేత వారు సహకార రంగాన్ని ఏర్పరచాలని అన్నారు

భారతదేశంలో కూడా సహజంగా సహకారరంగం పెద్దఎత్తున రంగంలోకి ప్రవేశించాలని ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు దానికి అన్నివిధాల సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదన్నారు.

కేవలం ఆర్థిక సహాయం మాత్రమే సహకార రంగం ధాన్య సేకరణలో ప్రవేశించడానికి అర్హత సంపాదించి పెట్టదని సహకార సంస్థలను వాణిజ్యకంగానూ నిర్మాణ రీత్యాను పటిష్టవంతం చేయాలని ఆయన అన్నారు

వచ్చే సంవత్సరం మా యావత్ పరిస్థితులలో సైతం సహకారరంగం రు 2 వందలకోట్లవరకు ఆహార ధాన్య వర్తకం చేయగలదన్నారు దేశం మొత్తంలో ఆహార ధాన్య వర్తకాన్ని లెక్కలోకి తీసుకొన్నప్పుడు ఇది 6వ వంతు మాత్రమే అవుతుందని 1966-67 నాటికి నాలుగోవంతును మించి ఆహార వర్తకాన్ని చేపట్టాలనుకున్న లక్ష్యసాధనకు ఇంకా గొప్పదైన కృషి అవసరమని అన్నారు

ఉత్పత్తిదారులూ, వినిమయదారులూ సరాసరి సంబంధాలను ఏర్పరచాలన్నది సహకార సంస్థల ఏర్పాటు లక్ష్యమని చెప్పారు.

సహకార సంస్థలు ప్రతి గ్రామంలోనూ ఎక్కడ సమర్థవంతంగా పనిచేసినప్పుడు మాత్రమే ఆహార ధాన్యాల ఎగుమతిగా సేకరణను గురించి ప్రత్యక్షంగా ఆలోచించగలమని చెప్పారు.

సమయానికి తగినటువంటి సలహాలను ఇవ్వగల సహకార సంస్థలు కృషిచేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు

కలకత్తా ట్రాం రేటు పౌరసదస్సు డిమాండ్

కలకత్తా ఆగస్టు 9

కలకత్తా ట్రాం చార్జీల పెంపుదల పునఃపరిశీలనతోపాటు మొత్తం ట్రాం కంపెనీ ఆర్థిక పరిస్థితిని గురించి పరిశీలించడానికి ఉన్నతాధికార కమిషన్‌ను నియమించాలని కలకత్తాలోని పలువురు ప్రముఖులు హాజరైన సదస్సు ప్రభుత్వాన్ని కోరింది

ఈ కంపెనీ లాభాదాయాలకోసం అకౌంటులోనూ అనేక అవకతవకలు జరగటంతోపాటు మోసం కూడా జరిగిందని దాస్ ట్రిబ్యునల్ పేర్కొన్నదృష్ట్యా ఇటువంటి కమిషన్ అవసరమని సదస్సు ఆమోదించిన తీర్మానంలో పేర్కొన్నది.

పార్లమెంటు సభ్యులు శ్రీ యస్ సి ఛటర్జీ ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు ప్రముఖ న్యాయవాదులు విద్యావేత్తలు, శాసనసభ్యులు హాజరయినారు త్రిదివ్ చౌదరి (యు ని) కమ్యూనిస్టు పార్లమెంటుసభ్యులు శ్రీయుతులు భూపేశ్ గుప్తా ఇంద్రజిత్ గుప్తా శ్రీమతి రేణూకా చక్రవర్తి హాజరయ్యారు.

పాట్నాలో మృతవీరుల స్మారకదినోత్సవ

పాట్నా ఆగస్టు 9

మృతవీరుల స్మారక దినాన్ని యువజన కాంగ్రెస్ దినోత్సవంగా నేడు బీహార్‌ప్రదేశ్ యువజన కాంగ్రెస్ పాటించింది.

నేటి ఉదయం ఇక్కడ దాదాపు 600 మంది కాంగ్రెస్ యువజ వాలంటీర్లు గాంధీమైదాన్ నుంచి మృతవీరుల స్మారకచిహ్నాలవద్దకు వెళ్ళి పుష్పగుచ్ఛాలను సమర్పించారు.

అమెరికా విధానాలకు వ్యతిరేకత

(8 వ పేజీ తరువాయి)

ఆ దుండగులు శేకలువేశారు ఈ దుండగుల దుశ్చర్యలవల్ల తోపులాటలు జరిగాయి

ప్రదర్శకులు "మేము అవరోధాలను అధిగమిస్తాం" అని నినాదాలు చేస్తుండగా కాపిటల్ బిల్డింగ్ వైపునకు ఊరేగింపుగా సాగారు.

కాపిటల్ బిల్డింగ్ ఆవరణలో ప్రదర్శనలు జరుపరాదన్న నిషేధం వున్నదంటూ పోలీసులు ప్రదర్శకులను అటకాయించారు. అనేకమందిని అరెస్టు చేశారు

వియత్నామ్ పరిస్థితి మెరుగుపడుతున్నట్లు

జాన్సన్ ప్రకటన

వియత్నాం పరిస్థితి ఆశించినదానికంటె మెరుగు పడుతున్నదని అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడిక్కడ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ పేర్కొన్నారు

దక్షిణ వియత్నాంలో దురాక్రమణను తాము తుదివరకూ విరోధిస్తామని జాన్సన్ ప్రకటించారు.

వియత్నామ్ సమస్యపై అమెరికా కాంగ్రెసులో చెప్పుకోదగ్గ భేదాలు లేవని ఆయన అన్నారు డెమొక్రాటిక్, రిపబ్లికన్ పార్టీలకు చెందిన కొందరు కాంగ్రెసుసభ్యులు మాత్రమే తన విధానాన్ని వ్యతిరేకిస్తున్నారని, కాగా అత్యధిక సభ్యులు తన విధానాన్ని బలపరుస్తున్నారని ఆయన వివరించారు

అంతకు ముందు జాన్సన్ సెనేట్‌లోని సగంమంది సభ్యులు హాజరైన ఇష్టాగోష్ఠి సమావేశంలో వియత్నామ్ పరిస్థితిని వివరించారు

సెనేట్ ప్రజా ప్రతినిధుల సభలలోని సభ్యులందరికి ఇలాంటి సమావేశాలలో జాన్సన్ ఈ వియత్నామ్ పరిస్థితిని వివరిస్తారు.

అలాగే అమెరికాలోని ముఖ్యులైన 190 మందివాణిజ్య వేత్తలకుకూడా వియత్నామ్ పరిస్థితిని ఆయన వివరిస్తారట ఈ వివరణ కార్యక్రమాన్ని ఆయన వారంరోజులపాటు సాగించ బోతున్నారు

ఈ వివరణ కార్యక్రమంలో దక్షిణ వియత్నామ్‌లోని అమెరికా మాజీ రాయబారి జనరల్ మాక్స్‌వెల్ టేలర్, రక్షణమంత్రి మెక్‌నమారా, జాన్సన్ సలహాదారు మెక్‌జార్జ్ బండీ ప్రపంచ బ్యాంకి మాజీ అధ్యక్షుడు యూజీన్ బ్లాక్ మున్నగువారు కూడా పాల్గొన్నారు

9 అమెరికా విమానాల కూల్చివేత

దక్‌తో స్థావరంవద్ద సంకుల సమరం

పారిస్ ఆగస్టు 9

ఉత్తర వియత్నామ్‌లో నిన్న ఈ వేళ మొత్తం 9 అమెరికన్ యుద్ధ విమానాలు నేలకూల్చబడినవి

ఇది ఇలా వుండగా, దక్షిణ వియత్నామ్‌లోని దక్‌తో స్థావరంవద్ద సంకుల సమరం సాగుతున్నది

ఉత్తర వియత్నామ్‌లోని పూఠో ఎన్‌ఘే అన్ రాష్ట్రంపై దాడి చేయడానికి వచ్చిన అమెరికన్ యుద్ధవిమానాలు ఆరింటిని నేలకూల్చినట్లు ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం ప్రకటించింది

ఎన్‌ఘే అన్ పూఠో రాష్ట్రాలలో నిన్న మూడు అమెరికన్ జెట్ విమానాలు కాల్చబడినవని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది

ఎన్‌ఘే అన్ రాజధాని విన్‌పై అమెరికా విమానదాడులకు తీవ్రమైన ఆక్షేపణ తెలుపుతూ ఉత్తర వియత్నామ్ అంతర్జాతీయ కంట్రోల్ కమిషన్‌కు లేఖ వ్రాసింది

సంకుల సమరం

దక్షిణ వియత్నామ్‌లోని 19 వ రోడ్డుపై గల అతికీలకమైన దక్ తో స్థావర రక్షణ సంకుల సమరం సాగుతున్నది ఈ స్థావరంలోని సైగాన్ సైనికులు గెరిల్లాల ధాటికి [illegible] గింగిలా తప్పుకొంటున్నారు.

విమానాలలో అదనపు బలాలను ఈ స్థావరానికి పంపిదామంటే విమానాశ్రయం కూడా గెరిల్లాల ముట్టడిలోనే వున్నది

అందుచేత, ఫిరా కేంద్రంనుంచి సైనిక బలాలను సైగాన్ ప్రభుత్వం దక్‌తో స్థావరం వైపు తరలిస్తున్నది

దక్‌తో స్థావరంవద్ద జరుగుతున్న సంకుల సమరంలో గెరిల్లాలకు ఎక్కువనష్టాలు కలుగ జేస్తున్నట్లు సైగాన్ ప్రభుత్వం ప్రకటిస్తున్నది.

హనోయ్ జోలికి అమెరికా పోదట

ఉత్తర వియత్నామ్ రాజధాని హనోయ్‌పై అమెరికా విమాన దాడులు సాగించరాదని హనోయ్‌లోని నాయకత్వం ఉత్తరోత్తరా సరియైన నిర్ణయాలు చేయడానికి సజీవంగా వుండాలని అమెరికా కోరుకుంటున్నదని సైగాన్‌లోని అమెరికా మాజీ రాయబారి జనరల్ టేలర్ నేడొక టెలివిజన్ గోష్ఠిలో ప్రకటించారు.

హనోయ్‌పై విమానదాడులు సాగించకుండా యుద్ధాన్ని అమెరికా గెలవ గలదా అన్న ప్రశ్నకు టేలర్ సమాధానమిస్తూ పై విధంగా వివరించారు

లావోస్‌లో పోరాట ప్రజ్వలన

వియంటియాన్ ఆగస్టు 9

లావోస్‌లో దక్షిణ వియత్నామ్ సరిహద్దు రాష్ట్రమైన సామ్‌నేవాలో పాథెట్ లావో సైన్యానికి లావోస్ ప్రధాని సౌవన్నఫౌమాకు చెందిన తటస్థవర్గ సైన్యానికిమధ్య సంకుల సమరం చెలరేగింది.

తటస్థవర్గ సైన్యాలు ఎదురుదాడి ప్రారంభించి, అనేక ప్రాంతాలను పాథెట్ లావో బలాలనుంచి స్వాధీనం చేసుకొన్నవని ఈ పోరాటంలో 200 మంది పాథెట్ లావో సైనికులు చనిపోయారని ఇక్కడి అధికార వర్గాలు అంటున్నారు

వీరల్ రావు కుటుంబ సహాయ నిధికి రు 38 వేల వసూలు

కొత్తగూడెం, ఆగస్టు 8

సింగరేణి కాలరీ కార్మిక సంఘ అధ్యక్షుడు శ్రీ కె టి ఎల్. వీరల్‌రావుగారి కుటుంబ సహాయ నిధికి విరాళాల సేకరణ జూన్ 29 వ తేదీ నుండి ప్రారంభమైంది ఆగష్టు 4 వ తేదీకి చేరిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి

15-7-65 వరకు చేరిన విరాళాలు 24,158 50 పైసలు తదుపరి విరాళాలు.

ఇల్లందు గనులలో విరాళాలు రు 5315 రామగుండం గనులలో రు 3780, నెంబరు 9 10 ఇంక్లయిన్లలో వసూళ్ళు రు 1870 98 నెంబరు 5 ఇంక్లయిన్ పీరిమ్‌ల్‌రోప్ వే ఎస్ పాంట్‌లో రు 656 నెంబరు 7 ఇంక్లయిన్ రు. 108 నెంబరు 8 11 ఇంక్లయిన్లలో 331 ఇతరచోటలనుంచి మదియార రు 82) 60 మెన్స్ ఇంజనీరింగులో రు 276-50 నెం. 2 ఇంక్లయిన్ అ వి ఎ ఎస్ వి 242-50, మెడికల్ డిపార్టుమెంటు 235, టౌన్ ఫూర్ బిల్డింగ్ డిపార్టుమెంటు 186, గొల్లగూడెం వాసులు రు 105 రామవరం కాంటీను రు 95 హెడ్ ఆఫీసు రు 70, మెయిన్ స్టోర్సు లేబరు ఆఫీసు రు 46 లు. మొత్తం రు. 38 359 98

సభాహక్కుల తీర్మానంపై స్పీకరు నిర్ణయం వాయిదా

హైదరాబాద్ ఆగస్టు 10

భారత మాజీ సైన్యాధిపతి జనరల్ కరియప్ప రాసిన 'నేటి అంతరంగిక పరిస్థితి' అన్నవ్యాసంపై శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు తదితరులు నోటీసు ఇచ్చిన సభాహక్కుల తీర్మానంపై స్పీకరు రూలింగ్ ఇవ్వడాన్ని గురువారం వరకు వాయిదా వేసుకున్నారు

జనరల్ కరియప్ప రాసిన వ్యాసం జూలై 9 వ తేదీన పత్రికలలో ప్రకటించబడింది.

ఈ తీర్మానంపై నేడు రెండవరోజు చర్చ జరిగిన సందర్భంలో సోషలిస్ట్ డెమోక్రాట్స్ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథంతోసహా అనేకమంది ప్రతిపక్షసభ్యులు ఈ తీర్మానాన్ని హక్కులకమిటీకి పంపాలని డిమాండ్ చేశారు.

దానిపై స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న మాట్లాడుతూ ఈ తీర్మానాన్ని హక్కుల కమిటీకి పంపించిన పక్షంలో ప్రజాస్వామిక దృష్టిలో తమంతట తాము కించపరచుకున్న వారమౌతామని అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చను ప్రారంభిస్తూ ఈ వ్యాసం అభ్యంతరకరమని చెప్పడానికి ప్రాథమిక ఆధారాలున్నప్పటికీదానిని వదిలివేయడం ఈ సభమర్యాదకు, హుందాతనానికి నిదర్శనగా వుంటుందనేది తన వ్యక్తిగత అభిప్రాయమన్నారు

ఆ వ్యాసంలో జనరల్ కరియప్ప తనతో సహా అన్న విమర్శలను తర్కించినట్లు గోచరిస్తున్నదని, కరియప్పలాంటి ఉన్నతస్థాయి గల మనిషి ఈవ్యాసంలోచేసిన కొన్నివిమర్శలను చేయకుండా వుండవలసినదనీ అన్నారు. ఏమైనప్పటికీ అది కొంత మేరకు పరిధిని [illegible] లేదన్నారు.

విషయాన్ని మొత్తంగా చూసినప్పుడు దానిని పట్టించుకొనకుండా వదలివేయడమే ఉచితమని ఇది తనకుతోచిన అభిప్రాయమని ఏమైనా తన సూచన్ని స్వీకరించుట వదలి వేస్తున్నానని అన్నారు

ఆర్. టి. సి. అధికారులతో మఖ్దూం చర్చలు

హైదరాబాద్, ఆగస్టు 9

ఆంధ్రప్రదేశ్ ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మఖ్దూం మొహియుద్దీన్ నేడిక్కడ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ ఏ డి రాజు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ వి ఏ రామానాథంగారలను కలిసి కార్మికుల సహాయంపై ప్రభుత్వ నిర్ణయాల అమలుకు సంబంధించిన సమస్యలను గురించి చర్చించారు

ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు జరపటానికి కార్పొరేషన్ అధికారులు అంగీకరించారు. దీనిపై అధికారయుతంగా ఆదేశాలను క్రింది అధికారులకు పంపిస్తామని వారు చెప్పారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు జరపటానికి కార్పొరేషన్‌కు అవసరమైన నిధులులేవని అధికారులు చెప్పినా మిగతా ప్రభుత్వ శాఖలలోనూ పరిశ్రమలలోని కార్మికుల సహాయంపై ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ఇదివరకే అమలు జరిపారు. ఆర్ టి సి లో ఈ నిర్ణయాన్ని అమలు జరపకపోవటంవల్ల ఈ శాఖలోని ఉద్యోగులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని ఆర్ టి సి యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. రంగారావు తెల్పుతున్నారు.

విశ్వవిద్యాలయాలకు స్వతంత్ర ప్రతిపత్తి

అవసరమని శాసనసభలో శ్రీ శ్రీకృష్ణ ప్రసంగం

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, ఆగస్టు 9

"విశ్వవిద్యాలయాలు విద్యారంగంలో సమర్థతతో పనిచేయగలగాలంటే అవి స్వతంత్రప్రతిపత్తిగల సంస్థలుగా అభివృద్ధిచెందేలా చూడాలి" అని మూడు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన బిల్లులపై నేడు శాసనసభలో చర్చ ప్రారంభించిన, ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నొక్కి చెప్పారు.

సెనేట్ సిండికేట్ వైస్ ఛాన్సలర నియామకంలో ఎన్నిక పద్ధతి వుండాలి. వైస్ ఛాన్సలర్లకు పరిపాలనా బాధ్యతలకంటే, విద్యాబోధనా సంబంధమైన బాధ్యతలే హెచ్చుగా వుండేలా చూడాలి అని ఆయన చెప్పారు.

ఆయన ఇలా అన్నారు:

ఈ బిల్లులో పొందు పరచబడిన సవరణలను గురించి ఆలోచించే ముందు విశ్వవిద్యాలయాల వాస్తవ సమస్యల గురించి క్షుణ్ణంగా అవగాహన చేసుకోవడం అవసరం, అని ఆయన చెప్పారు.

ప్రస్తుత పరీక్షల పద్ధతి విద్యార్థుల ప్రతిభను తెలియజేసేదిగా లేదు. కొన్ని పాఠ్యాంశాలను బట్టీపట్టి వాటిని యధాతథంగా కాగితంపైన పెట్టటమే మన ప్రస్తుత పరీక్షల పద్ధతి.

మన విశ్వవిద్యాలయాల్లో పరిశోధనకుగల అవకాశాలు అతిస్వల్పం. మన రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల నుండి డిగ్రీ పుచ్చుకున్న గ్రాడ్యుయేట్లు ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సి వస్తున్నది. మన విశ్వవిద్యాలయాల వనరులను పెంపొందించి పరిశోధనకు తగిన సౌకర్యాలు కల్పించడం అవసరం.

సాంకేతిక, వృత్తి శాఖాల్లో చేరేటందుకు అవకాశాలు లభించని మన విద్యార్థులు చాలామంది నిస్పృహ చెందుతున్నారు. వృత్తి విద్యలను, వైజ్ఞానిక విషయాలను అభ్యసించాలనే ఆకాంక్ష నవ విద్యార్థులో చాలా ప్రబలంగా వుంది. ఇందుకు అనువుగా విద్యావ్యాప్తికి గల అవకాశాలను పెంపొందించడం అవసరం.

ప్రభుత్వ జోక్యం

ప్రస్తుత బిల్లులపరంగా తెస్తున్న సవరణలు చాలా ప్రజాస్వామ్య విరుద్ధంగావున్నవి. ఇందువల్ల పరిస్థితులు మరింత విషమించక తప్పదు. విశ్వవిద్యాలయాల అంతరంగిక వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యాన్ని ఇనుమడింపజేసే అంశాలు యీ సవరణల్లో వున్నవి.

వైస్‌ఛాన్సలరను ఎంపికచేసే ప్రస్తుత పద్ధతే చాలా అధ్వాన్నంగావుంది. ఇప్పుడు తలపెట్టిన సవరణ మరింత అధ్వాన్నంగా వుంది. వైస్ ఛాన్సలర్‌ను నామినేట్ చేసే పద్ధతి అనేక దిక్కులకు దారితీస్తుంది. వైస్ ఛాన్సలర్ సిండికేటకుగాని సెనేట్‌కుగాని బాధ్యుడుకాడు. సిండికేట్‌పైనా, వైస్ ఛాన్సలర్‌పైనా సెనేట్ అధికారం నామమాత్రంగానేవుంది. సెనేట్‌కు ఆయన జవాబుదారీ వహించటంలేదు. సెనేట్ సమావేశాలు హాస్యాస్పదంగా తయారవుతున్నవి.

ఈ పద్ధతివల్ల మరో లోపంగూడా జరుగుతూవుంది. వైస్‌ఛాన్సలర్ సెనేట్‌కు జవాబుదారీ వహించనిదృష్ట్యా ప్రొఫెసర్లు డిపార్టుమెంటుల అధిపతులూ ఆయన సమక్షంలో తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడిచేయలేక పోతున్నారు.

సెనేట్‌లో స్థానిక సంస్థల ప్రాతినిధ్యం తగ్గించి విద్యార్హత గలవారి సంఖ్యను పెంచడం మంచిదే. అయితే రొటేషన్ పద్ధతిలో నామినేషన్ చేసే పద్ధతి మంచిది కాదు. ప్రొఫెసర్లు లెక్చరర్లు ప్రిన్సిపాళ్ళు వివిధ భాగాల అధిపతుల నుండి దామాషా పద్ధతిపై ఎన్నిక జరపాలి అని ఆయన చెప్పారు.

విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల నియామకంలో మూడు విశ్వవిద్యాలయాలకు ఒకే విధానాన్ని ప్రవేశపెట్టటం జరుగుతున్నది. ఇదివరకు కమిటీలు ముగ్గురు పేర్లను సమర్పించేవి (ఆ కమిటీలో ఇద్దరు సభ్యులు సిండికేట్ చేయెన్నుకొనినవారు ఉండేవారు ఒకరిని ఛాన్సలర్ నియమించేవారు) వారినుండి వైస్‌ఛాన్సలర్ నియామకం జరుగుతూ వుండేది. ఇది మంచి పద్ధతి కాకపోవచ్చు. వైస్ ఛాన్సలర్ నియామకం ఎన్నిక ద్వారా జరగాలని కొందరు భావిస్తున్నారు. మరికొందరు 8 సంవత్సరాల నుండి మాత్రమే అమలులోవున్న ప్రస్తుత పద్ధతి మరికొంతకాలంపాటు అమలు జరిపి ఫలితానుఫలితాలను పరిశీలించాలని భావిస్తూ వుండవచ్చు. ఈవిధంగా విభిన్న అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయని ఆయన అన్నారు.

అదేవిధంగా ఈ కొత్తబిల్లులో సెనేట్‌లో 120 మంది సభ్యులకన్నా యెక్కువ ఉండరాదని ప్రజా ప్రతినిధుల సంఖ్య 8 నుండి 15 కు పెంచాలని దానిలో మూడు స్థానాలు పార్లమెంటు సభ్యులకు కేటాయించాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. అదేవిధంగా సెనేట్‌లో అత్యధిక సభ్యులు విద్యారంగానికి సంబంధించినవారే ఉండాలనే అభిప్రాయంతో పట్టభద్రుల నియోజకవర్గ నుండి 15 కు బదులుగా 25 మందిని ఎన్నుకోవాలని ప్రభుత్వం తెలియజేస్తున్నది.

సిండికేట్‌కు ఒక ప్రజాప్రతినిధి ఎన్నుకోబడాలని ఈ కొత్త బిల్లులో ప్రభుత్వం చెబుతున్నదని శ్రీకృష్ణ అన్నారు.

ఛాన్సలర్, ప్రోఛాన్సలర్ పదవులు రద్దుచేయాలి

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రసంగిస్తూ ఛాన్సలర్ పదవి అంటూ ఒకటి ఉండవలసిన అవసరం ఏమాత్రం కన్పడటంలేదని అన్నారు. గవర్నరు ఛాన్సలర్‌గా ఒకే వ్యక్తి ఉండటంవల్ల గవర్నరుకు ప్రభుత్వం సలహాలిచ్చే దృష్ట్యా ఈ వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం కొంత ఉండగలదని అన్నారు. అదేవిధంగా ప్రోఛాన్సలర్ పదవి అవసరం కూడా ఏ మాత్రం లేదని శ్రీ సర్వేశ్వరరావు వివరించారు. సెనేట్‌లో ఉండే ప్రజాప్రతినిధులలో పార్లమెంటు సభ్యులు ఉండటం తప్పనిసరా అనే విషయాన్ని తెల్సుకోగోరుతున్నానని ఆయన అన్నారు.

సెనేట్‌కు పట్టభద్రుల నియోజకవర్గాలనుండి ఎన్నికలు జరిగే సందర్భంలో ప్రస్తుతం అమలులోవున్న పోస్టల్‌బ్యాలెట్ పద్ధతి అవినీతికరమైన పద్ధతులకు దారితీస్తున్నదని కనుక తాలూకా కేంద్రాలలోనూ ఇతర అనువైన స్థలాలలోనూ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

పదవీ కాలపరిమితి

వైస్ ఛాన్సలర్ పదవీకాలాన్ని మూడు సంవత్సరాలుగా పేర్కొని తదనంతరం అవసరమైతే మరో మూడు సంవత్సరాలు పొడిగించటానికి మారుగా వారి పదవీకాలాన్ని ఐదు సంవత్సరాలు చేయటం ఉచితమని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాల పదవీకాలం లేనిదే ఏ వైస్ ఛాన్సలర్ అయినా తన శక్తి సామర్థ్యాలను పూర్తిగా వినియోగించి ప్రదర్శించటానికి వీలుండదని ఆయన చెప్పారు.

కడప ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ సస్పెన్షన్

శాసనసభలో మంత్రి సమాధానం

హైదరాబాద్ ఆగస్టు 9

శాసనసభ్యుడు శ్రీ సూరారెడ్డి ప్రశ్నకు రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ శివరామప్రసాద్ సమాధానం చెబుతూ కడప ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను అవినీతి నిరోధక సంస్థ అధికారులు పట్టుకున్నారని ఆ కారణంగా ఆ సూపరింటెండెంట్‌ను పదవినుండి సస్పెండు చేయటం జరిగిందని ప్రస్తుతం ఆ కేసుపై దర్యాప్తు జరుగుతున్నదని తెల్పారు.

శ్రీ రాంగోపాలరెడ్డి ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ పరిపాలనా సంస్కరణల కమిటీ తన నివేదికను ఈ నెలాఖరుకు సమర్పించగలదని చెప్పారు. (వి.వి)

ఆహార పరిస్థితి తీవ్రత

శ్రీధులూప్, గోగ్టేగార్ల ప్రకటన

బొంబాయి ఆగస్టు 9

రాష్ట్ర ముఖ్యమంత్రుల సభకు న్యూఢిల్లీ వెళ్ళిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ నిన్న శ్రీ ధులూప్‌తో టెలిఫోన్‌లో మాట్లాడి ఆయన చేయదలచిన నిరశన వ్రతాన్ని మానవలసిందిగా కోరారు.

అంతకుపూర్వం శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ధులూప్ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు శ్రీ గోగ్టేగార్లు ఒక ప్రకటనచేస్తూ రాష్ట్రంలో ఆహారపరిస్థితి క్షీణిస్తున్నదన్నారు. తక్షణం గట్టి చర్యలు తీసుకొనకపోతే పరిస్థితి చేయి దాటిపోగలదని అన్నారు.

ఈదుస్థితిని ప్రభుత్వదృష్టికి తెచ్చేటందుకు శాసనసభలో పదే పదే ప్రయత్నించాం. కాని వట్టి తవ్వ ప్రయత్నాలు తప్ప ప్రభుత్వం ఏ విధమైన ప్రయత్నాలూ చెయ్యలేదు.

"వెంటనే చట్టబద్ధ రేషనింగు ప్రవేశపెట్టవలసిన అవసరం వుంది. తగినంతగా ఆహార ధాన్యాల సరఫరా అయితే తప్ప ధరలను నిలపడం సాధ్యంకాదు.

"ఒక్క ధాన్యమే కాదు ఆహారతైలాలు వంటి నిత్యావసర వస్తువుల ధరలను కంట్రోలు చేసి సరిగా పంపిణీ అయ్యేటట్లు చూడాలి, అని వారు తమ ప్రకటనలో అన్నారు.

శాసనసభ వాయిదా

బొంబాయి, ఆగస్టు 9

మహారాష్ట్ర శాసనసభ నేడు మధ్యాహ్నం 1 గంటకు సమావేశమై 30 నిముషాలు నడిచిన వెనుక స్పీకరు సభను రేపటికి వాయిదా వేశారు. ప్రతిపక్ష శాసనసభ్యులు నిరాహార దీక్ష సాగిస్తుండడంవల్ల ప్రస్తుతం వున్న పరిస్థితులలో కార్యక్రమం సాగడం అసాధ్యం గనుక వాయిదా వేస్తున్నామన్నారు.

సమావేశం ప్రారంభంకాగానే పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీకి చెందిన శ్రీ ఎస్. దోంగ్రే, ఎ. దేశముఖ్‌గార్లూ కమ్యూనిస్టు పార్టీకి చెందిన శ్రీ ఆర్. మాధవ్‌గార్లు రాష్ట్రంలో ఆహార పరిస్థితి తీవ్రతదృష్ట్యా ప్రశ్నోత్తరాలను నిలుపుచేసి తాము ఆహార సమస్యపై ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని చర్చించాలని కోరుతూ ప్రతిపాదించారు.

స్పీకరు ప్రతిపాదన తీసుకొని వోటుకు పెట్టారు కాని, కాంగ్రెసు మెజారిటీతో ఆ ప్రతిపాదన నిరాకరించబడింది. 20 అనుకూలంగా 50 ప్రతికూలంగా వోట్లు వచ్చాయి.

వెంటనే శ్రీ దోంగ్రే తమ వుపన్యాసం ప్రారంభించారు. తరువాత మిగిలిన సభ్యులూ అందుకున్నారు. స్పీకరు నిషేధించినా వారు వినిపించుకోలేదు.

ఈ విధంగా జరిగితే సభను నిర్వహించ సాధ్యం కాదని స్పీకరు సభను రేపు మధ్యాహ్నం ఒంటిగంటకు వాయిదా వేశారు.

వాషింగ్టన్ ఆగస్టు 9

క్రైస్తవమత పీఠాధిపతి పోప్ పాల్ అక్టోబర్ నెలలో ఐ రా స. కు వస్తున్నారని వాషింగ్టన్ పోస్టు పత్రిక యీ రోజు రాసింది.

ఆయన వాషింగ్టన్ వచ్చి అమెరికా అధ్యక్షునితో సంభాషిస్తారని కూడా ఆ పత్రిక రాసింది.

"బ్రిటన్ తలపెట్టిన మరొక కొత్త కుట్ర"

మలేషియాసమాఖ్యనుండి సింగపూర్ నిష్క్రమణపై సింగపూర్ అతివాద పార్టీల ప్రకటన

సింగపూర్ ఆగస్టు 9

మలేషియా సమాఖ్యనుండి సింగపూర్ విడిపడడం "మరొక బ్రిటిష్ కుట్ర, సింగపూర్ ప్రజానీకాన్ని మోసగించే నాటకం" అని సింగపూర్‌లోని అతివాద పక్షాలు వ్యాఖ్యానించాయి.

సింగపూర్‌లోని తీవ్ర అతివాద పక్షాలైన బారిసన్ సోషలిస్టు, పీపుల్స్‌పార్టీలు ఈ విధంగా వ్యాఖ్యానించాయి.

ఈ రెండుపార్టీలు కలిసిచేసిన సంయుక్త ప్రకటనలో ఇలా పేర్కొన్నాయి:

"మా దేశంలో సామ్రాజ్యవాదుల పెత్తనాన్ని బ్రిటిష్ ప్రయోజనాలను అట్టిపెట్టుకొనే నిమిత్తం విభజించి పాలించే మరొక బ్రిటిష్ కుట్రతప్ప ఇది మరేమీకాదు"

"నామమాత్రమైన ఈ స్వాతంత్ర్య ప్రకటనను మేము గుర్తించబోము" అని స్పష్టీకరించాయి.

సింగపూర్‌లోని బ్రిటిష్ సైనిక స్థావరాలన్నింటి పీడా వదలించుకొనేందుకు బ్రిటన్‌తో రక్షణసంధిని రద్దుచేసుకోవాలని రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలనీ ప్రజల ప్రజాస్వామిక హక్కులను తిరిగి నిలబెట్టాలని ఈ రెండు పార్టీలు సింగపూర్ ప్రధానమంత్రి లీకువాన్ యూను సవాల్‌చేశాయి.

విదేశీ సైనిక స్థావరాలు, విదేశీ సైనిక బలగాలు లేని విశాలమైన స్వతంత్ర ప్రజాస్వామిక ఐక్యమలేషియా ఏర్పడాలని దీనిలో సింగపూర్ కూడా వుండాలన్న తమ వైఖరిని ఈ పార్టీలు పునరుద్ఘాటించాయి.

బ్రిటన్ గుర్తింపు

సింగపూరును నూతన స్వతంత్ర రాజ్యంగా గుర్తిస్తూ బ్రిటిష్ ప్రభుత్వం నేడు లండన్‌లో అధికారికంగా ప్రకటించింది.

స్వతంత్ర సింగపూర్‌తో సాధ్యమైనంత ఉత్తమ సంబంధాలను అట్టిపెట్టుకోవాలని బ్రిటన్ ఆకాంక్షిస్తున్నదట.

సింగపూర్ బ్రిటన్‌కు ప్రధానమైన నౌకా స్థావరమన్న విషయం సర్వవిదితమే. ఆగ్నేయాసియా రంగంలో బ్రిటన్ కుటిల పన్నాగాలన్నీ ఈ నౌకా స్థావరంపైనే ఆధారపడి వుంటాయి.

మలేషియా సమాఖ్యతో సింగపూర్ చేసుకున్న ఒప్పందాలను పునఃపరిశీలించడానికి

(మిగతా 4 వ పేజీలో)

సింగపూర్‌కు ఇండొనీషియా గుర్తింపు

డా సుబాండ్రియో ప్రకటన

జకార్తా, ఆగస్టు 9

మలేషియా సమాఖ్య నుండి విడివడిన సింగపూర్‌ను స్వతంత్ర రాజ్యంగా గుర్తించి దౌత్య సంబంధాలు యేర్పాటు చేసుకోవడానికి తాము సిద్ధంగా వున్నామంటూ ఇండొనీషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాండ్రియో ఒక ప్రకటన చేశారు.

టుంకూ ఆదుర్దా

మలేషియాతో ఘర్షణపడుతున్న ఇండొనీషియాతో గాని, చైనాతోగాని సింగపూర్ దౌత్యసంబంధాలు పెట్టుకోవడం అనేది తమకు చాలా ఆదుర్దా కలిగించే సమస్య అవుతుంది. అని మలేషియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహ్మాన్ యీ రోజు ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

మలేషియా సమాఖ్య నుండి సింగపూర్ ఏర్పాటుకు కుదిరిన ఒప్పందంరీత్యా, ఆ రాజ్యానికి అలాంటి స్వేచ్ఛలేదని కూడా ఆయన చెప్పారు. ఐ రా సలోనూ ఆఫ్రో ఆసియా దేశాల సదస్సులోనూ సింగపూర్‌కు సభ్యత్వం యిప్పించేటందుకు తాము కృషి చేయగలమని కూడా ఆయన చెప్పారు.

మలేషియావిచ్ఛిత్తి

సుబాండ్రియో ప్రకటన

జకార్తా, ఆగస్టు 9

మలేషియానుంచి సింగపూర్ విడిపోయాక ఆ ఫెడరేషనులో సారవాక్, సాబాలు వుండవలసిన పనిలేదని ఇండొనీషియా విదేశాంగమంత్రి సుబాండ్రియో ఒక ప్రకటన చేశారు.

ఆర్. టి. సి. కార్మికనాయకుల నిరశన దీక్షను బలపరుస్తూ విజయవాడలో ఊరేగింపు

అధికారుల నిరంకుశ ధోరణిని ఖండిస్తూ బహిరంగసభలో తీర్మానం

విజయవాడ ఆగస్టు 10

ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా బ్రాంచి నాయకులు 6 వ తేదీనుండి చేస్తున్న నిరాహారదీక్షను బలపరుస్తూ నిన్న విజయవాడలో 30 కార్మికసంఘాలచే గొప్ప ఊరేగింపు జరిగింది.

విజయవాడ పట్టణ కమ్యూనిస్టుపార్టీ - మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ - సిటీ ట్రేడ్ యూనియన్‌కౌన్సిళ్ళ పిలుపునందుకొని దాదాపు 30 కార్మికసంఘాల కార్మికులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

ప్రథమంగా ఊరేగింపు టి. వి. సి ఆఫీసు ఆవరణలో ఆర్ టి సి కార్మికుల న్యాయమయిన కోర్కెలను ఆమోదించాలి నిరాహారదీక్షకు కారకులయిన కార్పొరేషన్ అధికారుల మొండివైఖరి నశించాలి అక్రమ సస్పెన్షను, ప్రమోషను రద్దుకావాలి కరువు భత్యం పెంచాలి, కార్పొరేషన్ ఆమోదించిన ప్రతి అంశం వెంటనే అమలుజరపాలి క్యాజువల్ పనివారిని పర్మనెంటుచేయాలి మొదలుగాగల నినాదాలతో ప్రారంభమైంది.

ఊరేగింపు పట్టణ వీధులగుండాసాగి సభాస్థలికి చేరుకుంది. కృష్ణా బ్రాంచి ఆఫీషియేటింగ్ కార్యదర్శి శ్రీ వెల్లంకి నారాయణరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో సిటీ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్ తరపున శ్రీ వెంకట సుబ్బారావు ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ తరపున శ్రీ మాలింపాటి భాస్కరరావు, ఆంధ్ర సిమెంట్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ తరపున శ్రీ యార్లగడ్డ సుబ్బారావు హోటల్ వర్కర్స్ యూనియన్ తరపున శ్రీ రమణ, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ తరపున శ్రీ తలపాటి వెంకటరత్నంగారు ఉపన్యసిస్తూ నిరాహార దీక్షను బలపరిచారు. కార్పొరేషన్ అధికారులు వెంటనే కదిలి నిరాహార దీక్షావిరమణకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

దీక్షితులు కృష్ణాబ్రాంచి కార్యదర్శి శ్రీ టి వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ నిరాహార దీక్షకు దిగవలసివచ్చిన కారణాలను వివరించి అది కొనసాగించవలసివచ్చిన పరిణామాలను తెల్పారు. సమస్యలను పరిష్కరించి నిరాహార దీక్షను విరమింపచేయడంలో కార్పొరేషన్ అధికారులు అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని కార్మికుల న్యాయమైన కోర్కెలపట్ల వారికిగల ఉదాసీనతను వివరించారు.

ఊరేగింపులోనూ బహిరంగసభలోనూ కార్మికులు చూపిన ఉత్సాహాన్ని, ఐక్యతను అంతకోను వర్షం వస్తున్నా లెక్కచేయక వారు ప్రదర్శించిన దీక్షను అధ్యక్షులు అభినందించారు. కోర్కెల సాధనలో యూనియన్ యిచ్చే ప్రతి ఆదేశాన్ని తుదకంటా కొనసాగించేందుకు ప్రతి కార్మికుడు సిద్ధంగా వుండాలని ఉద్బోధించారు.

పరిస్థితులు విషమించకముందే కార్పొరేషన్ అధికారులు దీక్ష విరమణకు కావాల్సిన ప్రతిచర్యను వెంటనే తీసుకోవాల్సిందిగా సభ జయజయ ధ్వానాలమధ్య తీర్మానించింది.

పరామర్శలు

నిరాహార దీక్ష కొనసాగిస్తున్న శ్రీయుతులు టి వెంకటేశ్వరరావు, కె వెంకటేశ్వరరావు యస్ శంకరరావు యస్ శంకరరావు యం. ఆర్. మోహనరావు యస్ హరినారాయణ షేక్ యిమామ్‌గార్లను ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులైన శ్రీ పి రామమోహన్ శ్రీహరిరావుగార్లు (హైదరాబాద్) శ్రీ షేక్ వలీద్, శ్రీ నారాయణరాజుగారు (పశ్చిమగోదావరి) ఏలూరు డివిజన్ గ్యారేజీ కమిటీ సభ్యులు మరికొందరూ వచ్చి పరామర్శించారు. ప్రతినిత్యం పెద్ద సంఖ్యలో వివిధ సంఘాల కార్మికులు, ప్రజలు దీక్షితులను చూసి వారి ఆరోగ్యాన్ని గూర్చి తెలుసుకొని వెళ్తున్నారు. పుష్పమాలాంకృతులను చేసి ఆశీర్వదించి వెళ్తున్నారు.

నిరాహారదీక్షను బలపర్చండి

ప్రదేశ్ ఆర్. టి. సి. కార్మిక సంఘ కార్యదర్శి శ్రీ రంగారావు ప్రకటన

విజయవాడ, ఆగస్టు 9

ఆర్ టి సి కార్మికుల తాత్కాలిక అధిక ధరల ఎలవెన్సు కోసం, ఇతర కోర్కెల కోసం కృష్ణా డివిజన్ నాయకులు సాగించుచున్న నిరాహారదీక్షను ఆర్ టి సి కార్మికులందరు బలపరచాలనీ, సభలు జరిపి, టెలిగ్రాములు పంపి ఆందోళన చేయాలనీ ఆంధ్రప్రదేశ్ ఆర్ టి సి కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. రంగారావు నేడు ఒక ప్రకటన చేశారు.

శ్రీ రంగారావు తమ ప్రకటనలో ఇలా తెలియజేశారు.

"ఈ నెల 6 వ తేదీనుండి ఆర్ టి సి కృష్ణా బ్రాంచి నాయకులు లోగడ అంగీకరించబడిన షరతులను అమలు జరిపించుకోడానికి నిరాహార దీక్ష సాగించుచున్న విషయం ప్రజలకు తెలిసిందే.

డి జనరల్ స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను జరిగిన సంప్రతింపులలో కొన్ని కోర్కెలు అంగీకరించబడటం, అవి అమలులోకి రావడం జరిగింది.

తాత్కాలిక పనివారిని ఖాయంచేసే అతి ముఖ్యమైన విషయంపై ఇద్దరు ఉద్యోగులు ఒక కార్మికసంఘ ప్రతినిధి వీరితో ఒక కమిటీ ఏర్పర్చి తాత్కాలిక కార్మికుల గురించిన పరిస్థితిని పరిశీలించాలనీ అవసరమైన అదనపు ఉద్యోగాలను మంజూరు చేయాలనీ కార్పొరేషన్ అధికారులు తెలియజేశారు.

విజయవాడ ప్రాంతీయ పర్యవేక్షక అధికారులు నలుగురు కార్మికులపై జారీచేసిన సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దుచేయడానికీ అక్రమంగా చేసిన ప్రమోషనులను రద్దుచేయాలని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు చలనో ఇచ్చినప్పటికీ - వర్క్స్ మేనేజరు రద్దు చేసుకోడానికి నిరాకరించాడు. తత్ఫలితంగా ఈ ప్రస్తుత పరిస్థితి ఏర్పడి బ్రాంచి యూనియన్ నాయకులు నిరాహార దీక్ష కొనసాగించవలసిన పరిస్థితి ఏర్పడింది. నల్లబ్యాడ్జీలు ధరించి పనివారందరూ పనులలోకి వెళ్ళాలనీ రేపటినుండి ప్రదర్శనలు జరుపవలసిందనీ బ్రాంచి సంఘం పిలుపు కూడా యిచ్చింది.

అందుచేత కార్పొరేషన్ అధికారులు అనవసర ప్రతిష్ఠకు పోవు యిష్టపడక అనవసరంగా నిరాహారదీక్షను పొడిగించడానికి తద్వారా పరిస్థితులు విషమించడానికి అవకాశం యివ్వరాదని కోరుతున్నాను. ఇప్పటికైనా కార్మికుల కోర్కెలు అంగీకరించి వివాదాన్ని సామరస్యంగా, అందరికీ సంతృప్తికరంగా పరిష్కరించాలని కోరుతున్నాను.

ప్రభుత్వంతో జూన్ 1 వ తేదీనుండి అధికధరల ఎలవెన్సు అమలు జరపాలని చెప్పినప్పటికీ ఆర్. టి. సి. అధికారులు తమ పనివారికి యింతవరకు అదనపు అధికధరల ఎలవెన్సు అమలుజరపక ఆలస్యం చేస్తున్నారు. ఇది కార్మికుల పరిస్థితి తీవ్రంగా ఆందోళనకరమైన విషయంగా తయారైంది.

అందుచేత ఈ అదనపు కరువు భత్యాన్ని బకాయితో సహా యిచ్చేవిధంగా యింకా ఆలస్యం చేస్తే అది తీవ్రమైన విషయంగానే కార్మిక సంఘం ఎంచవలసి ఉంటుంది.

కృష్ణా డివిజన్‌లో జరుగుతున్న నిరాహారదీక్షను ఆర్ టి సి కార్మికులందరూ బలపరచాలని సభలు జరిపి టెలిగ్రాములు పంపి ఆందోళన జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

గ్రీస్ రాజు ఆదేశాల నిరాకరణ

సెంటర్ యూనియన్ పార్టీ నిర్ణయం

ఏథెన్సు, ఆగస్టు 9

నూతన ప్రభుత్వం ఏర్పరచవలసిందని రాజుచే కోరబడిన స్టెఫానోపౌలస్ ఆ బాధ్యతను నిర్వహించరాదని సెంటర్ యూనియన్ పార్టీ పార్లమెంటు సభ్యులు నేడు సమావేశం జరిపి నిర్ణయం చేశారు.

నిన్నరాత్రి రాజు కాన్‌స్టాంటిన్ కొత్తమంత్రివర్గాన్ని ఏర్పరచవలసిందని స్టెఫానోపౌలస్‌ను ఆదేశించారు.

స్టెఫానోపౌలస్ మాజీ గ్రీకు ప్రధానీ పార్టీ నాయకుడూ అయిన పపాండ్రియోలు హాజరయిన సభలో సెంటర్ యూనియన్ పార్టీ ఈ నిర్ణయం చేసింది.

నిన్నరాత్రి రాజు పపాండ్రియోను పిలిపించి మంత్రివర్గాన్ని ఏర్పరచే బాధ్యత ఆయనకు ఇవ్వనని చెప్పారు. అయినా పపాండ్రియో పార్టీ నాయకత్వాన్ని విసర్జించ దలచుకోలేదు. ఆయననూ మంత్రివర్గంలో ఉప ప్రధానిగా వుండిన స్టెఫానోపౌలసునూ సెంటర్ యూనియన్ పార్టీ సభ్యులు అభినందించారు.

సింగపూర్‌లో ఆనందోత్సవాలు

సింగపూర్, ఆగస్టు 10

మలేషియా సమాఖ్యతో సింగపూర్ విడిపడినందుకు నేడు సింగపూర్ అంతటా ప్రజానీకం ఆనందోత్సవాలను జరుపుకున్నారు.

నేటి తెల్లవారుఝామున సింగపూర్‌లోని చైనా జాతీయులు బాణాసంచా కాల్చి వేడుక చేసుకున్నారు.

పాట్నా హర్తాళ్

(1 వ పేజీ తరువాయి)

ప్రజలు అడ్డుకొని వాటిలో వున్న తిండిగింజలను స్వాధీనం చేసుకున్నారని, నగరంలోని పలుప్రాంతాలలో తంతి విద్యుచ్ఛక్తి తీగెలను ప్రదర్శకులు త్రెంచివేసినట్లు అధికారులు చెబుతున్నారు.

చీకటి పడిన అనంతరం పోలీసుల కాపలా ఎక్కువ చేయబడింది.

ఈరోజు నగరంలో జరిగిన సంఘటనల సందర్భంగా పెక్కుమందిని పోలీసులు అరెస్టు చేశారు. ఇంతవరకూ ఎంతమందిని అరెస్టు చేసిందీ అధికారులు తెల్పలేదు.

144 సెక్షన్ క్రింద జారీ చేయబడిన నిషేధాజ్ఞను ఉల్లంఘించి గాంధీ మైదాన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ రామమనోహర్ లోహియా ప్రసంగిస్తూ హింసా చర్యలకు దిగవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ముఖ్యమంత్రివద్దకు విద్యార్థుల రాయబారం

పాట్నా ఆగస్టు 9

శాసనసభ లంచ్ విరామానికి లేచేటందుకు కొద్దిసేపు ముందు పది మందితోకూడిన విద్యార్థి రాయబారివర్గం రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కె బి సహాయ్‌ను కలుసుకొని స్కూలు ఫీజుల హెచ్చింపు రద్దు చేయాలని డిమాండు చేశారు.

వారి కష్టాలను పరిశీలించగలనని ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

రైళ్ళ రాకపోకల పునరుద్ధరణ

గత రాత్రి ప్రజలు రైలుమార్గాలపై క్యాంపులు నిర్మించిన కారణంగా కొన్ని గంటలపాటు రాకపోకలు ఆగిపోయాయి.

రైల్వే అధికారులు నేటి ఉదయం అడ్డంకులను తొలగించి యధావిధిగా రైళ్ళను నడిపారు. సిగ్నల్‌వైర్లు అన్నీ తెగిపోయి వుండి పునరుద్ధరించబడని కారణంగా రైళ్ళను నెమ్మదిగా నడపమని అధికారులు ఆదేశాలిచ్చారు.

పాట్నాలో నిన్న జరిగిన సంఘటనలలో పోలీసులతోసహా మొత్తం 61 మందిదాకా గాయపడ్డారని వారంతా పాట్నా మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని అధికారులు ప్రకటించారు.

పోలీసు గస్తీ నేడు కూడా కొనసాగుతున్నది.

శాస్త్రి - టిటో ప్రకటనపై చైనా విమర్శ

హాంగ్‌కాంగ్ ఆగస్టు 9

యుగోస్లావ్ అధ్యక్షుడు టిటో భారత ప్రధాని శాస్త్రి జారీచేసిన సంయుక్త ప్రకటనలో సూచించినట్లు వియత్నాంలో యుద్ధ విరమణకు అంగీకరించడమంటే అమెరికా దురాక్రమణ నిలుపుకొనడానికి అదనపు బలాలను సమకూర్చుకోడానికి అవకాశమిచ్చినట్లు కాగలదని విమర్శిస్తూ "అబ్జర్వర్" పేరుతో ఒక వ్యాసం పెకింగ్ పీపుల్స్ డెయిలీలో నేడు ప్రచురితమైంది.

జాన్సన్ విధానాలకు అమెరికాలో వ్యతిరేకత

వాషింగ్టన్, ఆగస్టు 9

అమెరికా కాంగ్రెసు సమావేశాలు జరిగే "కాపిటల్ బిల్డింగ్" ముందు నేడు 500 మంది ప్రదర్శకులు వియత్నామ్ యుద్ధంలో అమెరికా జోక్యాన్ని నిరసిస్తూ అసమ్మతి ప్రదర్శనం జరిపారు.

ఈ ప్రదర్శన శాంతియుతంగా జరిగింది. అయితే ఈ అసమ్మతి ప్రదర్శనను భగ్నం చేయాలన్న దృష్టితో కొందరు దుండగులు ఎర్ర పెయింటును ప్రదర్శకుల ముఖాలపై జల్లారు. "మీరంతా కమ్యూనిస్టులు" అంటూ

(మిగతా 2 వ పేజీలో)



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన
హాయి గొలుపుతుంది లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన నురుగులో
వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా
ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు

లైఫ్‌బాయ్ మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి



మిత్రలాభం గలిగే
హాయి నదుపాయం

గంటల తరబడి పాదాలకు యిరికించి
ఉంచారు ఇప్పుడింక మెత్తగా నదుపాయంగా
వుండే బాటా స్లిప్పర్లను తొడుక్కోండి
మూడు విధాల మీకు నదుపాయాన్నిస్తాయి
చల్లగా హాయిగా వుంటాయి యీ సోలువల్ల
త్వరగా నడవగలరు సులభంగా
శుభ్రం చేసుకోవచ్చును

Bata

హవానా 3 50
(ఎరుపు, నల్పు, నీలం లేక ముదర ఉన్ని రంగు)

మిలాన్ 6 50
(తెలుపు)

సుందర్ 3 00
(నలుపు లేక తెలుపు)

సమ్మెకు విజయనగరం విద్యుత్ శాఖ కార్మికులు సన్నద్ధం

విజయనగరం, ఆగస్టు 8

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తిశాఖ కార్మిక సంఘం, విజయనగరంశాఖసర్వసభ్యసమావేశం కార్యదర్శి శ్రీ టి రామశర్మ అధ్యక్షతను 5 వ తేదీన జరిగింది ప్రభుత్వం తమ కోర్కెలను 1964 ఏప్రిల్ 10 వ తేదీ ఒప్పందం ప్రకారం అమలు జరుపలేదు గనుక రాష్ట్ర సంఘ ఆదేశానుసారం ఈ నెల 2వ వారంలో సమ్మె జరపాలని నిర్ణయించారు మంత్రి యిచ్చిన హామీని అమలుజరుపాలని కోరారు.

తూర్పు గోదావరిజిల్లా సంఘాధ్యక్షుని ప్రకటన

రాజమండ్రి, ఆగస్టు 9

విద్యుచ్ఛక్తి సెనివారల సంఘాధ్యక్షుడు శ్రీ పి రామదాసు ఒక ప్రకటనచేస్తూ విద్యుచ్ఛక్తి కార్మికుల న్యాయమైన కోర్కెలను ఆమోదించాలనీ విద్యుచ్ఛక్తి టి కింద పని క్రమలో పని చేస్తున్నవారిని నికృష్ట జీవిత పరిస్థితులలో ఉంచరాదని సమ్మె జరుపవలసిన పరిస్థితులు రాకుండా చూడాలనీ కోరుతూ ఒక ప్రకటన చేశారు.

టోకియోలో ఆగస్టు 11న ప్రారంభమయ్యే అణ్వస్త్ర వ్యతిరేక మహాసభకు పార్లమెంటు సభ్యులు దివాన్ చమన్‌లాల్ నాయకత్వాన నలుగురితో కూడిన ప్రతినిధివర్గం హాజరవుతుంది

5½ శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి
ఋణం (1977) కి పెట్టుబడి పెట్టండి
విడుదల రేటు రూ 99 50 శాతం
1965 ఆగస్టు 23 వ తేదీన ప్రారంభం
సుమారుగా రూ 9 కోట్లు కాగానే యీ ఋణం ముందుగా తెలియ పరచ బడకుండానే మూసివేయ బడుతుంది ఎట్టి పరిస్థితుల్లోనూ 1965 ఆగస్టు 28 వ తేదీ వ్యాపార ముగింపు సమయం మించి తీసుకోవడం జరుగదు


ప్రతి గుటకలో,
దీని నిషాయొక్క ఆనందమును పొందండి
ఎల్లప్పుడు దీనినే త్రాగండి...
BEEHIVE
బీహైవ్ బ్రాండి
గత నూరు సంవత్సరముల నుండి ఫ్రాన్స్‌లో ప్రజాదరణ పొందినది

సరికొత్త బ్రిటిష్ కుట్ర

(3 వ పేజీ తరువాయి)

బ్రిటన్ విరక్షి గానే ఇండొనేషియా అనుసరిస్తున్న వ్యతిరేక విధానం మూలంగా తన ఆగ్నేయాసియా బలగాల పటిష్టతను దెబ్బతీసే ఏలాంటి చర్యలనైనా నిరోధించడానికి బ్రిటన్ కుతూహలపడుతున్నది.

ఇదే సందర్భంలో ఇండొనేషియాతో దౌత్య సంబంధాలను ఏర్పర్చుకొనడానికి తన అభిలాషను వ్యక్తపరుస్తూ సింగపూర్ ప్రధాని ప్రకటించిన అనంతరం మలేషియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ చేస్తున్న బెదిరింపులకు బ్రిటిష్ అధికారులు ఆందోళనచెందుతున్నారు

టుంకూ దుగ్ధ

మలేషియా ప్రధాని టుంకూ అబ్దుల్ రహమాన్ నేడు కౌలాలంపూర్‌లో మలేషియా పార్లమెంటులో ప్రసంగిస్తూ సింగపూర్ మలేషియా నుండి విడిపోవడం బాధాకరమైన హృదయ విదారకమైన సీరియస్సైన ప్రయత్నమని అన్నారు

మలేషియాకు న్యూయార్కు నగరంగా సింగపూర్ వుండాలని తాను కాంక్షించాననీ అయితే సింగపూర్ ప్రభుత్వ ముఖ్య నాయకులు దేశ ప్రయోజనాలను వదిలి తమ వ్యక్తిగత ప్రతిష్ట కోసమే పాకులాడారనీ అన్నారు "నా కల చెదిరిపోయింది ప్రస్తుతం వీరానిది, వాదారి నాది అంటూ విడిపోయే పరిస్థితికి వచ్చాం అని అన్నారు.

సింగపూర్ సహకారాన్ని సంపాదించడానికి మలేషియా ప్రభుత్వపార్టీ సకల ప్రయత్నాలు చేసిందనీ అయితే అవన్నీ వృధా ప్రయత్నాలే అయ్యాయనీ అన్నారు.

ఒకగండి పూడిస్తే మరొకగండి కనిపిస్తూ వుంది ఇలా మలేషియా మొత్తం ప్రయోజనాల నిమిత్తం మేము కలిసి పనిచేయలేని పరిస్థితి ఏర్పడింది" అని అన్నారు.

సింగపూర్ ప్రధానమంత్రి లీని మలేషియా ప్రధానితో సమానంగా చేయడానికి కొన్ని విదేశాలు ప్రయత్నించాయనీ యిది సరిగాదనీ అన్నారు

"దేశానికి ఒకే ప్రధానమంత్రి వుంటాడు సింగపూర్ ప్రస్తుతం మానుండి విడిపోయిన దృష్ట్యా స్వతంత్ర సార్వభౌమాధికారంగల ఆ దేశానికి నాయకుడుగా ప్రధానిగా వుండడానికి ప్రస్తుతం లీకి స్వేచ్ఛ వున్నది అని అన్నారు

టుంకూ నేటి సాయంత్రం పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ సింగపూర్ గనుక ఏదేశంతోనైనా ఒప్పందం చేసుకున్న పక్షంలో లేదా కొన్ని దేశాలను దౌత్యసంబంధాలరీత్యా గుర్తించిన పక్షంలో అది మలేషియా భద్రతకు ప్రమాదం కల్పిస్తుందని దానికి తాను తగిన చర్యలు తీసుకుంటాననీ అన్నారు

దానిని తాను విపులీకరించబోననీ సమయం వస్తే తాము అట్టిపక్క చేరతామనీ అన్నారు

మలేషియా రాజ్యాంగ సవరణ

మలేషియా నుండి సింగపూర్ విడిపోవడానికి వీలు కల్పిస్తూ మలేషియా రాజ్యాంగాన్ని సవరిస్తూ మలేషియా పార్లమెంటు నేడొక సవరణ బిల్లును ఆమోదించింది 3½ గంటలపాటు చర్చ జరిగిన అనంతరం ఈ బిల్లు ఆమోదించబడింది.

ప్రతిపక్ష పార్టీలుకూడా బిల్లును వ్యతిరేకించలేదు తర్వాత సెనేట్‌కూడా ప్రత్యేక సమావేశం జరిపి ఈ బిల్లును ఆమోదించి ది

సింగపూర్ చర్య న్యాయమైనది

జకార్తా ఆగస్టు 9

సింగపూర్ చర్య పూర్తిగా న్యాయమైనదని ఇండొనీషియా విదేశాంగమంత్రి సుబాండ్రియో నేడిక్కడ అన్నారు.

ఇండొనీషియా పలుకుబడిని తగ్గించడానికి ఆసియాలో తమ పెత్తనాన్ని రక్షించుకొనడానికే బ్రిటన్ కుట్రతో మలేషియాను ఏర్పాటుచేసిందన్నదే మలేషియా ఆవిర్భవించిన నాటినుండీ తమ విధానమన్నారు.

బ్రిటన్ విధానానికి పూర్తి పరాజయం

ఇండొనీషియాను విచ్ఛిన్నంచేసే లక్ష్యంతో కృత్రిమ స్థావరంగా మలేషియా సమాఖ్యను ఏర్పరచిన బ్రిటన్ విధానానికి ఇది పూర్తి పరాజయమని ఇండొనీషియా విదేశాంగశాఖ ప్రతినిధి వ్యాఖ్యానించారు

పెద్దదేశాల ఒత్తిడికి ఎత్తుగడలకు లొంగడంద్వారా చిన్నదేశాల సమగ్రతనూ ప్రయోజనాలను త్యజించే ముందు ఐ రా స ఒకటికి మూడుమార్లు ఆలోచించుకోవాలని ఈ ఘటన హెచ్చరిక చేస్తున్నదన్నారు

మలేషియాను నిర్మూలించాలన్న ఇండొనీషియావిధానం సక్రమమైనదన్న విషయాన్ని ఈ ఓటమి తర్వాతనైనా బ్రిటన్ దాని మిత్రదేశాలు గుర్తించగల స్థితిలోవుంటాయన్నారు

మలేషియా పతనమైతే ఇండొనీషియా అనుసరిస్తున్న మలేషియా వ్యతిరేక విధానం కూడా అంతరిస్తుందని చెప్పారు

సింగపూర్ మాజీ ముఖ్యమంత్రి ప్రకటన

మలేషియాసమాఖ్యతో సింగపూర్ విడిపడినందున పరిష్కారమయ్యేదేమీలేదనీ మీదుమిక్కిలి ఇది సమస్యలను ఎక్కువ చేస్తుందని సింగపూర్ మాజీ ముఖ్యమంత్రి డేవిడ్ మార్షల్ వ్యాఖ్యానించారు

మలేషియా సమాఖ్యలో తాము ఏనాడూ చేరకపోతే తమ పరిస్థితి ఇంకా విషమిస్తుందని అయన అన్నారు

సింగపూర్ మలేషియా నుండి విడిపోవడం తనకు దిగ్భ్రమ కల్పించిందనీ, మలేషియా సమాఖ్య ఉద్దేశ్యాలు లక్ష్యాలు న్యాయమైనవని గుర్తింపచేయడానికి తాము ఐ రా సలో చేస్తున్న కృషికి ఇది పెద్ద దెబ్బ అనీ ఐ రా స లోని మలేషియా ప్రధాన ప్రతినిధి రాధాకృష్ణరామని పేర్కొన్నారు

అమెరికా ఆశ్చర్యం

సింగపూర్ మలేషియా నుండి విడిపోవడం అమెరికా అధికారవర్గాలలో అత్యంత ఆశ్చర్యాన్ని కలిగించింది. దీనిపై అమెరికా ప్రభుత్వం అధికారయుతంగా వ్యాఖ్య చేయలేదు

సింగపూర్ ప్రథమ విదేశాంగ మంత్రి

స్వతంత్ర సింగపూర్ ప్రథమ విదేశాంగ మంత్రిగా యస్ రాజరత్నం నియమించబడ్డారు ఇతడు భారతీయ సంతతికి చెందిన వ్యక్తి. గతంలో పాత్రికేయుడు పోలీసు రక్షణ, భద్రతా శాఖలు అర్థిక మంత్రికి అప్పగించబడ్డాయి

సారవాక్ ప్రకటన

సింగపూర్ విడిపోయినప్పటికీ తమ దేశం మలేషియా సమాఖ్యలోనే వుంటుందని సారవాక్ ప్రభుత్వం నేడు ప్రకటించింది

సింగపూర్ ప్రధాని ప్రకటన

సింగపూర్, ఆగస్టు 9

సింగపూర్ భవిష్యత్ విధానాలను వివరిస్తూ సింగపూర్ ఇండొనీషియాతో మైత్రి సంబంధాలను కోరుతున్నదనీ అయితే ఇండొనీషియా సింగపూర్‌ను స్వతంత్ర సార్వభౌమాధికారంగల దేశంగా గుర్తించాలనీ సింగపూర్ ప్రధాని నేడిక్కడ అన్నారు

మా మనుగడకు ఈ దేశంపై సైన్యాలు దండయాత్ర చేయవనీ, రాకెట్లు గుప్పించవన్న హామీని ముందు మేము ఏర్పరచుకోవాలి అని అన్నారు.

సింగపూర్‌ను స్వతంత్రదేశంగా గుర్తించే ప్రతి దేశంతోనూ తమ దేశం వాణిజ్య సంబంధాలను పెట్టుకుంటుందన్నారు.

బ్రిటన్‌తోలాగానే ఆసక్తైనా సోవియట్ యూనియన్ ఇండొనీషియాతోకూడా వారు ఇష్టపడితే మేము వారితో వాణిజ్య సంబంధాలు పెట్టుకొనడానికి సిద్ధమే అని అన్నారు

సోవియట్ యూనియన్‌లాంటి దేశాలనుండి వాణిజ్య ప్రతినిధివర్గాలు రావడానికి తాము సమ్మతిస్తున్నట్లు చెప్పారు

రాబోయే సంవత్సరాలలో సింగపూర్ మలేషియా ప్రభుత్వాలు సన్నిహిత సహకారంతో పనిచేయాలన్నారు.

ఐ. రా. స సభ్యత్వం

సింగపూర్ త్వరలోనే ఐ రా స సభ్యత్వానికి దరఖాస్తు చేస్తుందని సింగపూర్ ప్రధాని ప్రకటించారు.

సింగపూర్ ప్రధాని లీ ఒక టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ తమ దేశానికి అన్న వనరుల పరిమితికి లోబడి సింగపూర్ విదేశాలలో కొన్ని దౌత్యవర్గాలను నియమించగలదని చెప్పాడు.

దాని విషయమై వివరాలు ఇంకా యోచించలేదన్నారు భారత దేశం, ఐక్యఅరబ్ రిపబ్లిక్, ఇథోపియా, బర్మా, కాంబోడియా బ్రిటన్ ఆస్ట్రేలియాలలో దౌత్య కార్యాలయాలు ఏర్పరచనున్నట్లు పేర్కొన్నారు నవంబరులో జరిగే ఆఫ్రో ఆసియా మహాసభలో ప్రాతినిధ్యం సంపాదించడానికి కృషి చేస్తామన్నారు.

ఇండొనేషియాచే అణ్వస్త్ర పరీక్ష

త్వరలో సంభవమని పార్లమెంటు స్పీకరు ప్రకటన

జకార్తా ఆగస్టు 9

ఇండొనీషియా సమీప భవిష్యత్తులోనే మొదటి అణ్వస్త్రాన్ని పరీక్షించగలదని ఇండొనీషియా పార్లమెంటు స్పీకరు నేడు పునరుద్ఘాటించారు

ఇండొనీషియా అధికార వార్తా సంస్థ అంటారా ఈ వార్తను ప్రకటించింది దీనితో ఆయన ఇంకా ఇలా అన్నారు

ఇండొనీషియా తయారుచేసే ఆటంబాంబు పాటవ పరీక్షను ఇండొనీషియా ప్రజానీకం యావత్తు తప్పని సరిగా ప్రశంసిస్తారు

ప్రస్తుతం ఇండొనీషియాలో పర్యటిస్తున్న చైనా పార్లమెంటరీ ప్రతినిధివర్గానికి గతరాత్రి ఇచ్చిన విందులో ఇండొనీషియా పార్లమెంటు స్పీకరు ఇంకా ఈ విధంగా ప్రకటించారని అంటారా పేర్కొన్నది

'అణుశక్తి వినియోగాన్నిగురించిన న్యాయసూత్రాలను ప్రజానీకం ఆహ్వానిస్తారు ఇండొనీషియా ఆటంబాంబు కలిగివుండడాన్ని కూడా వారు తప్పని సరిగా ఆహ్వానిస్తారు

ప్రపంచ శాంతిని భంగపరిచే సామ్రాజ్యవాద ప్రయత్నాలు మా ఆయుధబలాన్ని పటిష్ఠంచేసుకొనేందుకు తప్పనిసరి పరిస్థితి కల్పించాయి

మేము శాంతి స్వాతంత్ర్యాలను ప్రేమిస్తున్నందున నయా వలస విధానం వలస విధానం, సామ్రాజ్యవాదంపై యుద్ధంచేయడానికి మేము తప్పనిసరిగా సర్వ సన్నద్ధంగా వుండాలి అని అన్నారు.

చైనా అణ్వస్త్రపరీక్ష చైనా విప్లవ విజయాలలో ప్రధానమైనఘటనగా ఆయన ప్రశంసించారు

త్వరలో ఇండొనీషియా ఆటంబాంబును పరీక్షిస్తుందని అధ్యక్షుడు సుకర్నో ప్రకటించారు అల్జీర్స్‌లో నవంబరు 5 వ తేదీన ద్వితీయ ఆఫ్రో ఆసియా మహాసభ ప్రారంభమైన అనంతరం ఇండొనీషియా ఆటంబాంబు పరీక్షించవచ్చునని ఇండొనీషియా సైనిక శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ జనరల్ హార్టోనో చెప్పారు

మద్రాసు రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి అభివృద్ధిని సాధించడానికి చేపట్టవలసిన చర్యలను గురించి చర్చించడానికి ఉటకామండ్‌లో ఆగస్టు 27-29 తేదీలలో ప్రత్యేక గోష్ఠి ఏర్పాటు చేశారు.

రేడియో

గురువారం, ఆగస్టు 12

శక 1887 ★ శ్రావణ 21

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం 6-31 శుభోదయం - ప్రసార విశేషాలు: 6-40 ఆం వా: 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి: 7-0 తె వా 7-15 దసురంగం 7-30 ఎస్ గోపాలరత్నం 8 00 ఆం వా: 8-15 ప్రాంజలి: 8 30 డి రామారావు : వేణువు 9-30 ప్రసారసమాప్తి

మధ్యాహ్నం 12-30 కార్మికుల కార్యక్రమం: 1-00 డి రామారావు : వేణువు 1 30 లలిత సంగీతం 1 40 హిం. వా 1-50 తె వా 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా: 6-15 ప్రస్తుతాంశం 6-20 గ్రామస్థులకు: 7-00 తె. వా: 7-15 గ్రామస్త్రీల కార్యక్రమం: 7-30 ఫిల్మ్ సంగీతము 7 45 రాగం తానం పల్లవి (మ రి) 8 30 రేడియో న్యూస్ రీలు 8 45 లలిత సంగీతం 9-00 ఆం వా: 9-15 ఆ క్షణమే 9-25 విరామ సంగీతం: 9 30 (హై రి) 10-00 సంగీత రూపకము నుండి పాటలు 10-15 ఎస్ గోపాలరత్నం 10-30 ఆం వా, 10-35 వాతావరణ సూచన సమాప్తి

హైదరాబాద్ - ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ: 6-40 ఆం. వా: 6-45 భక్తిరంజని - సౌందర్యలహరి 6-55 సూక్తి ముక్తావళి 7-00 తె వా: 7-15 సంకీర్తనం - భక్తి పాటలు: 7-30 జె ఆంజనేయులు వీణ 7-45 సంగీత శిక్ష 8-00 ఆం వా: 8 15 (వి. వలె, 9 00 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 ఫ్రీలుకు (ఉర్దూ): 1-30 చిత్ర గీతం: 1.40 హిం వా: 1-50 తె వా: 2-00 వాతావరణ సూచన: 2-10 ఉ. వా: 2 20 రవి శంకర్ 2-30 సమాప్తి.

సాయంత్రం 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం వా: 6-15 ప్రస్తుతాంశము: 6-20 హై బి వలె: 7-00 తె వా: 7-15 హై బి వలె: 7-45 రాగం, తానం, పల్లవి (మ, రి) 8-45 విలయ విద్యాంసుల 9-00 ఆం. వా 9-15 ఉ వా: 9 30 అఖిల భారత రూపక కార్యక్రమ 10-00 మధుసూదన్ దావే: జయార్: 10-30 ఆం వా 10-35 వాతావరణ సూచన, సమాప్తి

హైదరాబాద్ - బి

కడప

265.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

89 42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉదయం 6 30 హై ఎ వలె: 7.45 సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

8.00 హై. ఎ. వలె: 9.00 ప్రసార సమాప్తి

420 2 మీ (7140 కిలోసై)

హైదరాబాద్ మాత్రమే)

మధ్యాహ్నం: 12 30 హై ఎ వలె 1-0 జె ఆంజనేయులు వీణ 1-30 హై ఎ వలె 2 10 జె ఆంజనేయులు : వీణ 2 30 సమాప్తి

60.12మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె: 6-20 గ్రామస్థుల కార్యక్రమం: 7-00 తె వా 7-15 గ్రామస్థులకు: 7-30 పీతు తన్నుచేయని ఆఫీసులో దొరకని ప్రసంగం 7 40 విరామ సంగీతం 7 45 హై ఎ వలె 8 30 ముత్తుస్వామి దీక్షితర్ కృతులు నేతి శ్రీరామశర్మ 8 55 హై ఎ వలె 9-15 ధి రిలే 9-30 హై ఎ వలె 10 1 నేతి శ్రీ రామ శర్మ 10-30 హై ఎ వలె 10-35 వాతావరణ సూచన, సమాప్తి జన గణ మన.

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)

(60 98 మీ / 4920 కిలోసై)

ఉదయం 6-40 ఆం వా 6-45 మ ఎ వలె 7-00 తె వా: 7 15 సంగీతమంజరి 7-30 మ ఎ వలె: 8-00 ఆం వా 8-15 ప్రసార సమాప్తి.

41 90 మీ (7160 కిలో సై)

మధ్యాహ్నం 12 00 కార్మికుల కార్యక్రమం 12 30 ప్రసార సమాప్తి 1-00 ఎమ్ భవాని 1-30 ఆం వా: 1 40 గీత మంజరి: 1-50 తె వా 2-00 మధురగీతం: 2 10 ప్రసార సమాప్తి:

211 3 మీ (1420 కిలోసై)

60 98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం: 6-00 ఆం వా 6-05 ప్రాంతీయ శేయిదిగళ్ 6-20 వాతావరణసూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు - ఆంగ్లం 6-30 కార్యక్రమ వివరణ (తమిళం): 6 35 ఈ రోడ్ ఎస్ ఆర్. విశ్వనాథ అయ్యర్ : వయొలిన్ 7-00 తె వా: 7-15 వీణ క్లాసిక్ 7 30 ఎమ్ భవాని 7-45 రాగం తానం పల్లవి - ఎమ్ ఎస్ గోపాలకృష్ణన్ : వయొలిన్ టి వి గోపాలకృష్ణన్ మృదంగం: 8 30 శ్రోతలు కోరిన పాటలు: 9 00 ఆం. వా: 9-15 ఆంగ్లము: 9 31 అఖిల భారత రూపక కార్యక్రమం శరావతి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు (తెలుగు) 1 00 మ ఎ వలె 10-35 ప్రసార సమాప్తి - జన గణ మన

వ్యవసాయవస్తు ధరలు

విజయవాడ ఆగస్టు 10

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 9-8-65 నాడు అందజేసిన ఉత్పత్తిదారులనుండి కొనుగోలు చేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు లేక 220½ సౌనులు)

ధాన్యం

		75 కి	100 కి
నంబర్లు	విజయవాడ రు.	34 30	48 00
"	కాకినాడ	34 50	46 00
"	చిత్తూరు	33 75	45 00
అక్కుళ్లు:	విజయవాడ	29 25	39 00
"	తాడేపల్లిగూడెం	29 25	39 00
"	కాకినాడ	29 25	39 00
"	ఆముదాలవలస	27 25	37 00
సన్నకృష్ణకాటుకలు	తాడేపల్లిగూడెం	31 50	42 00
సన్నాలు:	ఆముదాలవలస	31 50	42 00
మొలకొలుకులు:	నెల్లూరు	34 50	46 00

మిల్లు బియ్యం 100 కి

నంబర్లు:	విజయవాడ	రు 74 06
"	కాకినాడ	74 06
అక్కుళ్లు:	విజయవాడ	63 00
"	తాడేపల్లిగూడెం	63 00
"	కాకినాడ	63 00
"	ఆముదాలవలస	63 00
సన్నకృష్ణ కాటుకలు	తాడేపల్లిగూడెం	67 76
నంబర్లు:	చిత్తూరు	74 06
సన్నాలు:	ఆముదాలవలస	67 76
మొలకొలుకులు:	నెల్లూరు	74 06

వేరుశనగ

కాయలు	విజయవాడ	95 65
"	నంద్యాల	105 00
"	ఆదోని	110 00
"	విజయనగరం	110 00
పప్పు	విజయవాడ	135 00
"	నంద్యాల	139 58
"	ఆదోని	144 00
"	విజయనగరం	146 66
నూనె	విజయవాడ	285 00
"	నంద్యాల	275 00
"	ఆదోని	283 00
"	విజయనగరం	295 55

అపరాలు

కందులు:	విజయవాడ	రు. 77 00
"	గుంటూరు	75 00
	ఆముదాలవలస	85 37
మినుములు:	విజయవాడ	65 00
	గుంటూరు	68 00
	ఆముదాలవలస	72 00
పెసలు	విజయవాడ	80 10
"	గుంటూరు	80 00
"	ఆముదాలవలస	93 00
శనగలు	విజయవాడ	125 00

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	66 00
నంద్యాల	పచ్చవి	60 00

బెల్లం

చాందూపురం	మొదటిరకం	63 00
"	మూడవరకం	47 50
చిత్తూరు	మొదటిరకం	60 00
"	మూడవరకం	42 20

జీడిపప్పు

వేటపాలెం	అమెరికన్‌రకం	రు 638 63
"	దేశవాళి	633 61
"	బద్దలు	584 00
"	ముక్కలు	470 45

మిర్చి

జి. 2 ఒకటవ రకం గుంటూరు	220 00
జి రెండు 2వ రకం "	210 00
జి 2, తర్ల రకం	—

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	700 00	710 00

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు)	కొత్తవి	పాతవి
విజయవాడ	—	340 00
రాజమండ్రి	240 00	325 00
పాలకొల్లు	240 00	320 00

ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా 'సిద్ధాంతం' లో 'విశాలాంధ్ర' దినపత్రికను తన స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ కొనగళ్ల పోలేశ్వరరావు (పెనుగొండ) గార్ని ది 1 8-65 నుంచి ఏజంటుగా నియమించడమైనది

ఇట్లు
సర్క్యులేషన్ మేనేజరు
విశాలాంధ్ర

ACCOUNT TEST
For Executiv Officers Subordinate Officers Parts - I II P W D Deputy Insp ctors Test Headmasters Test Zillaparishad Acconnt Test Postal Tuition Offered Prospectus Free Apply Account Test Institute Egmore Madras-8

రూ 10 లకే రేడియో
బేటరీ సెల్సుతో పనిచేసే ట్రాన్సిస్టర్ ప్యాకెట్ రేడియో అన్నికాలాలకూ గ్యారంటీగల జపాన్ తయారీ సంగీతం, వార్తలు ఎక్కడైనా వినొచ్చు ప్రతి కేంద్రము దక్కగా వినిపించే పూచీ ఇవ్వబడును మా కొత్తపథకం ప్రకారం రూ 10 లకే ఈ ట్రాన్సిస్టర్‌ను మీరు పొందవచ్చు ప్యాకింగ్ పోస్టేజీ రూ 2 50 అదనం తోలుకేసు ఉచితం ఎ పి పి కి వ్రాయండి నచ్చనిచో సొమ్ము వాపసుచేయబడును
NOBLE TRADERS
(Regd)
Tanuku (W G)



హిందూస్తాన్ మెషిన్‌టూల్స్ లిమిటెడ్ హైదరాబాద్ - 37

HMT V/AD/ T — 33

టెండరు నోటీసు

హిందూస్తాన్ మెషిన్‌టూల్స్ లిమిటెడ్ హైదరాబాద్ - 37 వద్ద దిగువ పేర్కొనిన పనుల చేయుటకు మొదటితరగతి కంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండరు కోరబడుచున్నవి.

వ నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం రు	ఎర్నెస్టుమనీ రు	టెండరు ఖరీదు రు	పనిపూర్తిచేయు కాలం	టెండర్లు స్వీకరించుటకు చివరి తేదీ
1	ప్లాటన్‌షాప్ నిర్మించుట సివిల్‌పనులు	3 33 700/	5 000/-	15/-	6 మాసములు	20-8 1965
2	ప్లాటన్‌షాప్ నిర్మించుట స్ట్రక్చరల్ పనులు	81,600/-	1 000/-	10/-	6 మాసములు	20-8 1965

టెండర్లతోపాటు ఎర్నెస్టుమనీ క్యాష్‌గాని, డ్రాఫ్టుగాని లేదా బ్యాంకర్స్ పే ఆర్డరుగాని జతపరచి పంపవలయును, చెక్కులు అంగీకరించబడవు

ఎన్నికకాని టెండరుదారులకు ఎర్నెస్టుమనీ తిరిగి వాపసు చేయబడును అయితే ఎన్నిక అయిన టెండరుదారుల విషయములో యీ మొత్తం పనిపూర్తి అగువరకు సెక్యూరిటీ డిపాజిట్ - కంపెనీలో డిపాజిట్‌చేసి వుంచబడును.

టెండర్లు మరి యితర వివరములు డిప్యూటీ మేనేజరు ఎస్టేట్ఇంజనీరింగ్ డిపార్టుమెంటు వారినుండి 11-8-1965 నుండి 19 8-1965 వరకు పొందవచ్చును డ్రాయింగులు అదే ఆఫీసులో పరిశీలించుకోవచ్చును

హెచ్. యం టి. ఆదివారము మూసియుంచబడును

సీలువేసిన కవర్లలోని టెండర్లు జాయింట్ జనరల్ మేనేజరు హెచ్ యం టి లిమిటెడ్‌వారికి 20-8 1965 సాయంత్రం 3 గంటలలోగా చేరవలయును అదేరోజు ఆ తర్వాత అక్కడికి హాజరైన టెండరుదారుల సమక్షమున టెండరులు తెరువబడును

ఏ టెండరునైనా అంగీకరించుటకు లేదా అన్ని టెండర్లను ఏ కారణము చూపకయే నిరాకరించు అధికారము జాయింట్ జనరల్ మేనేజరు గార్కి కలదు.

జాయింట్ జనరల్ మేనేజరు.



విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్ ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్ విజయవాడ-4, ప్రధాన సంపాదకుడు ఏటుకూరి బలరామమూర్తి.